

## కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్ బంధువుల ఇళ్లల్లో ఏసీబీ సోదాలు

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లు వెచ్చించి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించినట్లు చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలు రావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తుంది. 2వ పేజీలో...



## సెక్టార్ అధికారులు సమస్యల తలెత్తకుండా బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్


5వ పేజీలో...


నేటి దినపత్రిక సూర్య 18వ వసంతంలోకి...

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 27, ఏప్రిల్ 2025 8 పేజీలు

# గ(పె)ద్దల దోపిడీ

- భూ నిర్వాసితులను టార్గెట్ చేసుకొని కోట్లు దోచుకున్నారు..
- ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్మేశారు..
- అవినీతి అధికారులు అండదండలతో అందలమెక్కారు..
- ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ రాజకీయాలు చేశారు..
- ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలను చుట్టాలుగా మార్చుకున్నారు..
- మోసాల పునాదుల్లోనే రియల్ ఎస్టేట్ నిర్మించారు..

వివరాలు 2 లో..

Khammam Surya
Tab 27.04.2025

మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్ ) - రిజిస్ట్రేషన్ లేదు.. రిజిస్టర్ ఉండదు కానీ భూమ... మ్మే రియల్ ఎస్టేట్ మాఫియా మణుగూరు ప్రాంతంలో ఉంది. ఆర్థిక అండ దండలతో, రాజకీయ పలుకుబడితో 1/... చుట్టాలుగా మార్చుకొని అవినీతి అధికారులతో చీకటి ఒప్పందాలు చేసుకొని గిరిజన, ప్రభుత్వ భూములను దో... చెందిన రియల్ ఎస్టేట్ గ(పె)ద్దలు.. మా భూమిని కబ్జా చేశారంటూ ఎవరైనా బాధితులు ముందుకు వస్తే ఆర్థిక బలంతో వారిని ఇబ్బందులకు గురిచేసి చివరకు వారిపైనే కేసులు పెట్టె ప్రబుద్ధులు పెద్దలుగా చలామణి అవుతున్నారు. గత 15 సంవత్సరాల క్రితం మల్లెపల్లి ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా పద్మగూడెం, ఎగ్గడిగూడెం, మల్లెపల్లి గ్రామస్తులు ఇండ్లు, భూములు కోల్పోయి రోడ్డున పడ్డారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రకంపనాలు సృష్టిస్తుంది

- కేసీఆర్ అంటే తెలంగాణ ...తెలంగాణ అంటే కెసిఆర్
- బిఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- బీఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో శనివారం మాజీ ప్రభుత్వ విప్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెలంగాణతల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రేగా కాంతారావు మాట్లాడుతూ కేసీఆర్ అంటేనే తెలంగాణ, తెలంగాణ అంటేనే కేసీఆర్ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ జెండా తెలంగాణకు అండా అని అన్నారు. కేసీఆర్ ఒక్కరే అడుగుతో మొదలై ఏళ్లుగా ఎన్నో ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసి, ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం ప్రభంజనం సృష్టించారన్నారు. నేడు జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవం సభ ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనాలు సృష్టిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి చేయకుండా, పేదలకు సంక్షేమం జరగకుండా, ఇచ్చిన 420 హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ఎన్ని కక్షసాధింపులకు పాల్పడిన రాష్ట్రానికే కాదు చివరికి కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా కేసీఆర్ శ్రీరామరక్ష అని అన్నారు. 2వ పేజీలో...




## ఘనంగా మమత వైద్య, దంత, నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే..

హాజరైన మాజీ మంత్రి పువ్వాడ..

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)- మమత వైద్య,దంత,నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే శనివారం మమత క్యాంపస్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,కాళోజి నారాయణరావు వైద్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పీవీ నందకుమార్ రెడ్డి ,పువ్వాడ నాగేశ్వరరావు హాజరయ్యారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మమత వైద్య సంస్థలు స్థాపించి ఎంతో మందిని డాక్టర్లను చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. 2వ పేజీలో...



# గ(పె)ద్దల దోపిడీ..

మొదటి పేజీ తరువాయి

వారికి తక్కువ ధరలకు భూములు ఇస్తామని చెప్పి ప్రభుత్వ భూములను అంటగట్టి కోట్ల రూపాయలు దండుకున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు మణుగూరు ప్రాంతంలో సెంటు భూమి కొనుక్కోవాలన్నా సామాన్యులకు దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. భూ కబ్జాలు, సెటిల్మెంట్లు ఈ ప్రాంతంలో పరిపాటిగా మారి మణుగూరు ప్రాంతాన్ని అతలాకుతలం చేశాయి.

### ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్మేశారు..

కన్ను పడితే కబ్జా అనే చందంగా ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లను మార్చి బినామీల పేరుతో 314, 138, 49, 47 ,33 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములను, చెరువులను సహా తమ హస్త గతం చేసుకొని అమ్మేసిన ఘనత వారికే దక్కుతుంది. గత పది సంవత్సరాలలో అనేక భూభాగోతాలు వీరి కనుసైగల్లోనే జరిగాయనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ భూములను బినామీ పేర్ల పైన మార్చుకొని ఆ ప్రాంతంలో గుడులు, బడులు నిర్మించి ఆ భూములు కొనుగోలు అయ్యే విధంగా రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు కమిషన్లు ఇస్తూ ఎన్నో ప్రభుత్వ భూములను కొల్లగొట్టారు. ఇదంతా గత 15 సంవత్సరాలుగా జరుగుతున్నప్పటికీ అప్పుడు ఉన్న తాసిల్దారులు, ఉన్నతాధికారులు వీటిని అదుపు చేయకుండా ఉదాసీనంగా వదిలేయడానికి గల కారణాలు వారికే తెలియాలి. ప్రస్తుతం ప్రభుత్వ భవనాలు నిర్మించాలంటే స్థలాలు లేక రికార్డులో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకుంటుంటే వారిని రాజకీయ పలుకుబడితో ఒత్తిడి చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

### మోసాల పునాదుల్లోనే రియల్ ఎస్టేట్ ను నిర్మించారు..

మణుగూరు ప్రాంతంలో అక్రమ బహులంతస్తుల నిర్మాణాలు జరిగాయంటే ఇదంతా మోసాల పునాదుల్లోనే భవనాలు నిర్మించారనేది అందరికీ తెలిసిన విషయమే. ఇక్కడ నిర్మాణమైన భవనాలు అన్ని అవినీతి సొమ్ముతో అక్రమంగా నిర్మించి లక్షల రూపాయలకు వెనకేసుకున్నారు. రాజకీయ నాయకులకు పెట్టుబడి పెట్టే ఈ బడా బాబులు ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ వారి అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకుంటు పాల్వంచ, కొత్తగూడెం, హైదరాబాద్, వరంగల్ ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ కోట్ల రూపాయల అక్రమార్జన వెనకేసుకున్నారనే ఆరోపణలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి వారి వల్లే మణుగూరు పోలీస్ స్టేషన్ లో సివిల్ కేసుల పంచాయతీలు సర్వసాధారణమయ్యాయి. భూతగాదాలకు పోలీస్ శాఖకు సంబంధం లేకపోయినప్పటికీ అదే పనిగా సెటిల్మెంట్లు చేస్తూ చివరకు పోలీస్ శాఖను అభాసు పాలు చేసిన ఘనత ఈ పె(గ)ద్దలకే దక్కుతుంది.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రకంపనాలు సృష్టిస్తుంది

మొదటి పేజీ తరువాయి



కష్టకాలంలో పార్టీకి తోడుగా ఉంటే, ప్రజల నష్టకాలంలో బిఆర్ఎస్ పార్టీ నీడగా ఉంటుందన్నారు. నాయకులకు, కార్యకర్తలకు, ఆఫీసులో అందరికీ స్వయంగా నోట్లో లడ్డు తినిపించి పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్టార్ ఫ్రూట్ మొక్కని నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు, గ్రంధాలయ మాజీ ఛైర్మెన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమాన శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా మమత వైద్య,దంత,నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే..

మొదటి పేజీ తరువాయి







గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సలర్ పీవీ నంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో మమత సంస్థలు నెలకొల్పి ఎంతో మంది వైద్య విద్యార్థులను అందిస్తునందుకు అభినందనలు తెలిపారు. పువ్వాడ ఉదయ్ కుమార్,జయశ్రీ ల కుమారుడు నరేన్ రాజ్ శనివారం గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే లో 360 మంది వైద్య విద్యార్థులు 190 మంది దంత విద్యార్థులు 100 మంది నర్సింగ్ విద్యార్థులు గ్రాడ్యుయేట్ పట్టాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్లు పువ్వాడ నయన్ రాజ్,నరేన్ రాజ్, ప్రిన్సిపాల్స్ అనురాధ, వెంకటేశ్వర రావు,కృష్ణ వైష్ణవి పాల్గొన్నారు.

# వరంగలలో జరిగే బి.ఆర్.యస్ భహిరంగ సభ ఒక చారిత్రాత్మకమైన సభ

### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** వరంగలలో జరిగే బి.ఆర్.యస్ భహిరంగ సభ ఒక చారిత్రాత్మకమైన సభ అని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు పేర్కొన్నారు. శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వనం మాట్లాడారు. భారతదేశం మొత్తం వరంగల్ సభపై దృష్టిపెట్టిందని, తెలంగాణలోని" ఊరు-వాడ" కదులుతున్నాయన్నారు. తెలంగాణరాష్ట్రం మొత్తం గులాబీమయం అవుతందని, గ్రామల్లో, పట్టణాల్లో స్వచ్ఛదంగా ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. వరంగల్లోని "ఎల్కతుర్తి' బహిరంగ సభ ప్రాంగణం సుందరవందంగా తీర్చిదిద్దారని, రెండు రోజుల ముందునుండే అనేక ప్రాంతాలలోని ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రలతో వరంగల్ చేరుకుంటున్నారని తెలిపారు. బి.ఆర్.యస్ 25 సం?ల రజత్సోవ సభ 100ఏళ్ల వరకు గుర్తుండేలా బహిరంగ సభ జరగబోతుందని, నాడే-నేడు-రేపు తెలంగాణకు కెసిఆర్ రక్షకుడన్నారు. వరంగల్ సభకు బి. ఆర్. యస్ కార్యకర్తలు సైనికుల్లా తరలి వస్తున్నారని, ఉద్యమ పార్టీగా, అధికారపార్టీగా, ప్రతిపక్షంగా బి.ఆర్. యస్ పార్టీది చెరిగిపోని ముద్ర వేసుకుందన్నారు. ఎవరికి ఇబ్బంది లేకుండా బహిరంగసభ జరగబోతున్నది. కనివినీ ఎరుగని ఏర్పాట్లు చేసారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ తుంగలో తొక్కిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బి.ఆర్.యస్ అధికారంలోకి రావడంఖాయమని, బి.ఆర్.యస్ 10ఏళ్ల పాలన ఒక సర్ణయుగమన్నారు. ఉద్యమ స్ఫూర్తితో వరంగల్ కు కదం తొక్కాలని, కొత్తగూడెం నియోజకవర్గంనుండి వేలాది మంది గులాబి శ్రేణులు కదులుతున్నారని తెలిపారు. గత నెల రోజులుగా సన్నాహక సమావేశాలతో గులాబి శ్రేణులు జోష్ మీద ఉన్నారని, ప్రతిగ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి భహిరంగసభకు బయలు తేరుతామని తెలిపారు. ఇల్లందు క్రాస్ డ్ నుండి ర్యాలి ప్రారంభమవుతుందని, ఇల్లందు క్రాస్ రోడ్ లో కళాకారులతో నృత్యప్రదర్శనలు,నియోజకవర్గ బి.ఆర్.యస్ కార్యకర్తల సమూహంతో జెండా ఆవిష్కరణ చేసి ర్యాలిగా బయలుదేరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేందర్, కిలారు నాగేశ్వరరావు, ఎక్స్ ఎంపీపీ సరస్వతి,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, కోపరేటివ్ ఉపాధ్యక్షులు కాంపల్లి కనకేష్, కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షులు బత్తుల మధుచంద్,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పూసల విశ్వనాథం,మల్లెల శ్రీరామ్ మూర్తి, మల్లెల రవిచంద్ర, కొత్వాల సత్యనారాయణ, డిష్ నాయుడు,దాసరి నాగేశ్వరరావు,కాల్వ ప్రకాష్, భూక్య చందు నాయక్, ముత్యాల ప్రవీణ్,మార్గం గురవయ్య,తెలంగాణ సురేష్,శీలం సమ్మయ్య గౌడ్ పట్టా బాబు,నరకట్ల శేఖర్ పత్తిపాటి శ్రీను, తంబళ్ల నాగ సత్యం టిఆర్ఎస్వి దుర్గాప్రసాద్, కంచర్ల రామారావు రంజిత్ ఆర్వి రమణ గంగుల చంద్రశేఖర్ వాసుమల్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం చీఫ్ ఇల్లు, బంధువుల ఇళ్లల్లో ఏసీబీ సోదాలు

మొదటి పేజీ తరువాయి



కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజనీర్ ఇన్ చీఫ్ భూక్యా హరిరాం సొంత ఇల్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డలో ఉంది. ఇందులో భాగంగానే శనివారం ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎదురుగడ్డలోని భూక్యా హరిరాం ఇల్లు, బంధువుల ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. భూక్యా హరిరాంకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఉన్న బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీ రమేష్ తో పాటు ఐదుగురు సభ్యులతో కూడిన బృందంతో క్షుణ్ణంగా కలిసి తనిఖీ చేసినట్లు సమాచారం.

# సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిఎం కవిత నాయుడు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్,బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు,కరాటే, డ్రాయింగ్ మొదలగు వివిధ క్రీడా విభాగాలలో ఈనెల 26 నుండి మే 20 వరకు జరిగే ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఈ శిక్షణ శిబిరాన్నిశనివారము ప్రకాశం స్టేడియంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్, పిఎం కవిత నాయుడుముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎంమాట్లాడుతూ బాల బాలికలు ఎంతో విలువైన ఈ వేసవి సెలవులను వృధా చేయ కుండా, మానసిక ఉల్లాసానికి, సృజనా త్మకు, శారీరక ధృడత్వానికి ఎంతో ఉపయోగపడే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వేసవి శిక్షణా శిబిరం లో అనుబ వజ్ఞులైన శిక్షకులచే ప్రతి రోజు ఉదయం 6.00 గంటల నుండి 8 గంటల వరకు,సాయంత్రం 5.30 గంటల 7.00 గంటల వరకు,డ్రాయింగ్ శిక్షణ ఉదయం7.00 గంటల నుండి 8.30 గంటల వరకు నిర్వహించ బడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టి యూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ సెక్రటరి ఆర్.కేశవరావు, సీనియర్ పిఓ , స్పోర్ట్స్ మేనేజర్, హనరరీ సెక్రటరి టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ ( పర్సనల్) కె.ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, వెల్ఫేర్ పిఎ వర ప్రసాద రావు, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం జూన్ 9 నుండి జూన్ 14వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టులలో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగ కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగ ఉన్న బ్యాంకు మేనేజర్స్, లీడ్ బ్యాంకు మేనేజర్ ,ఆర్థిక సంస్థల అధికారులు ఈనెల 29వ తేదీన 11 గంటలకు జిల్లా కోర్ట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశంను నిర్వహించడం జరుగుతుందని, కావున ఆయా అధికారులు ఈ సమావేశమునకు హాజరుకావాలని తెలిపారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్ లో ఎన్ ఐ ఆక్ట్ కేసులను (చెక్ బౌన్స్ కేసులు) రాజీ కొరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు వారు, చిన్న చిన్న ఆర్థిక సంస్థలు, ప్రతివాదులు అందరు వారి సంబంధిత కోర్టులకు వెళ్లి రాజీ కొరకు ప్రయత్నం చేసి త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు.

## ఇల్లందు మండలంలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** మిషన్ భగీరథ నీళ్లు ఇల్లందు మండలంలోని అనేక గ్రామాలకు గత ఐదు రోజులుగా రావడంలేదని బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి కాంపాటి నరేష్ అన్నారు. గ్రామాల్లో బోర్లు, బావులు అడుగంటిపోయాయని, అధిక శాతం ప్రజలు మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడి ఉన్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా సంబంధించిన ఏఈ డి ఈ తక్షణమే కలగజేసుకొని ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు అందేలా చేయాలని వారు అన్నారు. ఒకవేళ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజలతో కలిసి భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని నరేష్ హెచ్చరించారు.

## ఐదు శాతం ఆస్తి పన్ను తగ్గింపుతో చెల్లించుకోండి

**అవకాశం ఈనెల 30 వరకే**

**ఇల్లందు కమిషనర్ చింత శ్రీకాంత్**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలోని ఇండ్ల యజమానులు తమ ఆస్తి పన్ను లను ఈనెల 30 లోపు ఐదు శాతం తగ్గింపుతో చెల్లించుకోవచ్చని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చెల్లింపులకు సంబంధించి ఎర్లీ బ్రైడ్ స్కీం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఈ అవకాశాన్ని కల్పించిందని ఆయన పేర్కొన్నారు. సెలవు దినములో కూడా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడ మైందని, కావున పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించి ఇల్లందు పట్టణ అభివృద్ధికి తోడ్పడ గలరని ఆయన కోరారు.

## కృషికి దక్కిన ఫలితం

**గంజాయి నిర్మూలనలో ఎస్సై విజయలక్ష్మి మార్క్**

**రివార్డుతో అభినందించిన డిజిపి**

**తెలంగాణ వ్యాప్తంగా 65 మంది పోలీసులు ఎంపిక**

**భద్రాద్రి జిల్లా నుంచి 35 మంది పోలీసులు ఎంపిక**

**ఎంపికైన వారిలో ఒకే ఒక్క మహిళా పోలీసు అధికారిణి విజయలక్ష్మి**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం పట్టణంలో ఎస్సై 1 గా విధులు నిర్వహించిన జి.విజయలక్ష్మికు అరుదైన గౌరవం లభించింది. మూడు రాష్ట్రాలకు అనుబంధమైన భద్రాచలం చెక్ పోస్టు మీదుగా గంజాయి తరలి వెళ్లకుండా అరికట్టడంలో తన ప్రతిభ చాటారు. విజయలక్ష్మి కృషికి గాను పోలీస్ శాఖ డిజిపి రివార్డుతో అభినందించారు. రివార్డుకు మొత్తం 65 మంది పోలీసు అధికారులు ఎంపికవగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 35 మంది పోలీసు అధికారులు ఎంపికయ్యారు. అందులో కేవలం ఒకే ఒక్క మహిళ పోలీస్ అధికారిణి విజయలక్ష్మి మాత్రమే ఉండడం విశేషం.

## స్నేహానికి సాటి ఏదీ లేదు

**అనిల్ కుటుంబానికి రూ 35 వేలు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు.**



**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మండలమల్లెల మడుగు గ్రామానికి చెందిన బండి అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పేదకుటుంబానికి చెందిన తమ స్నేహితుడు అనిల్ మృతి పట్ల కలత చెందిన 2004–05 టెన్త్ క్లాస్ మేట్స్ అందరూ కలసి రూ.35వేలు ఆ కుటుంబానికి అందించారు. భవిష్యత్ లో తమ స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. ఈమొత్తాన్ని అనీల్ భార్య పిల్లలకు అందించారు. సుమారు 22 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న తమ మిత్రున్ని గుర్తుంచుకొని, ఆయన మరణంతో కష్టాల్లోకి నెట్టివేయబడిన మిత్రుని కుటుంబం కన్నీరుతుడవాలనేగొప్పసంకల్పంతో ముందుకు వచ్చిన ఈ మిత్రబృందం మరెందరో ఆదర్శం కావాలి. స్నేహాని కన్న మిన్న లోకాన లేదురాఅని మరోసారి చాటిచెప్పిన స్నేహితులు.

## విడో పెన్షన్ ఆర్డర్స్ అందించిన జి.యం వి.కృష్ణయ్య

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియాలో పని చేసిన మాజీ ఉద్యోగి యం.డి. తాజుద్దీన్, వార్డ్ బాయ్, ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తూ 1995లో మరణించిడం జరిగినదని, ఆయనకు ఇద్దరు భార్యలు కావడంతో ఈ కేసు గత 30 ఏళ్లుగా కోర్టులో ఉండగా సంభందిచిన వితంతు పెన్షన్ మంజూరు కాలేదన్నారు. కాబట్టి ఈ విషయంలో ఏరియా మేనేజ్మెంట్ ప్రత్యేక శ్రద్ద వహించి 30 సంవత్సరాల క్రితంను సంబంధించిన పెన్షన్ వివరాలను అందిస్తూ రీజినల్ కమిషనర్ సీ.యం.పి.యఫ్ వారితో సంప్రదించి తాజుద్దీన్ భార్యలైన యాకూబ్ బి, కారిమునిసా బేగం వారికి రావలసిన పెన్షన్ ఆర్డరు మంజూరు చేపించడం జరిగిందని జి ఏం చెప్పారు. తదుపరి ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య చేతుల మీదుగా విడో పెన్షన్ ఆర్డర్స్ ను అందించడం జరిగింది. అనంతరం రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి సంబంధించినపెన్షన్, సి.యం.పి.ఎఫ్ వివరాలను సకాలంలోఅందించడంలో సీ.యం.పి.ఎఫ్ క్లెయిమ్ సకాలంలో రావడంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించిన ఫైనాన్స్ డిపార్ట్మెంట్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి.యం. రామ స్వామి, డీజీఎం పర్సనల్ మోహన్ రావు, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం నుంచి జి.యాదగిరి, క్లర్క్ అపర్ణ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి లో ఉచిత వేసవి శిక్షణ శిబిరం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా సింగరేణి రన్స్ అండ్ గోల్స్ స్టేడియం (24 ఏరియా) లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఈనెల 29 తేదీ సాయంత్రం 5:00 గంటలకు రన్స్, గోల్స్ స్టేడియం లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభిస్తున్నమని ఏరియా జి.యం.వి.కృష్ణయ్య తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పట్టణ విద్యార్థిని విద్యార్థులు 18 సంవత్సరాలు లోపు వయసు కల్గి ఆసక్తి కలిగిన వారు ఇల్లందు ఏరియా జి.యం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం లోని సేవా సమితిలో సంప్రదించి తమ పిల్లల పేర్లను ఈనెల 28 సాయంత్రం 5:00 గంటలలోగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్యాంప్ లో ఫుట్ బాల్ 25మంది, బాస్కెట్ బాల్ 20మంది నిపుణులైన శిక్షకులచే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఉదయం, సాయంత్రం నిర్వహించబడును అని తెలియజేశారు. కావున సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

**తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** విద్యాశాఖ సమగ్ర శిక్ష లో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 2300 మంది పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ (పిటిఐ) లను టర్మినేట్ చేసిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి డిమాండ్ చేశారు. పాల్వంచకు శనివారం ఆయన వచ్చిన సందర్భంగా సిఆర్పి లతో కలిసి ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షల పనిచేస్తున్న మిగిలిన వారందరినీ మూడు రోజుల టర్మినేట్ చేసి మళ్లీ విధుల్లోకి తీసుకోవడం జరిగిందని కానీ పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల విషయంలో మాత్రం వేసవి సెలవుల అనంతరం స్కూల్ ప్రారంభం నుంచి విధుల్లోకి తీసుకుంటాం అనే విధానం సరియైనది కాదన్నారు. 2025 జనవరి 6వ తేదీన సమ్మె విరమణ ఒప్పందాలలో పిటిఐ లకు రూ 12 నెలల వేతనం అమలు చేస్తాం అని ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ, అదేవిధంగా ఇప్పటి వరకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని అంతేకాకుండా సమ్మె కాలంలో వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు చందర్లాల్ , నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్, కిషన్, గంగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సిసి ఫైరింగ్లో మొదటి దశలో సెలెక్ట్ అయిన దరిపల్లి విద్యార్థి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల ఖమ్మం రఘునాథపాలెం మండలం జింకల తండలో ఎన్సిసి 11(టి) బెటాలియన్ ఖమ్మం వారు నిర్వహించిన మొదటి దశ ఫైరింగ్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఫైరింగ్ రేంజ్ లో దరిపల్లి విద్యాసంస్థల విద్యార్థి పి మణిదీప్ మంచి ప్రతిభను చాటారు. ఈ ఫైరింగ్ లో వివిధ కళాశాల నుంచి ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు హాజరై తమ ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత, ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఫైరింగ్లో మొదటి దశలో సెలెక్ట్ అయిన దరిపల్లి ఎన్సిసి విద్యార్థి పి మణిదీప్ ను అభినందించారు. ఎన్సిసి విభాగాన్ని డేర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయటం శుభపరిణామమని ఎన్ సిసిలో మంచిగా తర్ఫీదు పొంది డేర్ కళాశాల విద్యార్థి టీ మణిదీప్ మంచి సత్తా చాటి కళాశాలకు మంచి పేరు తీసుకొని వచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థి టీ మణిదీప్ ను అభినందించడమే కాకుండా కళాశాల రోల్ ఆఫ్ హానర్ నందు మణిదీప్ పేరు శాశ్వతంగా లిఖించబడుతదని తెలిపారు. ఢిల్లీ ట్రైనింగ్ క్యాంప్ కోసము కష్టపడుతున్నానని ఈ సందర్భంగా మణిదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత, ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్,ఎన్సిసి కోఆర్డినేటర్ శిరీష, అకడమిక్ ఇంచార్జ్ శిరీష, నవీన్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, బాబూలాల్, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభ : వనమా రాఘవ

**మాజీ మంత్రి వనమా నాయకత్వంలో భారీగా రానున్న నాయకులు కార్యకర్తలు**



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** నేడు వరంగల్ ఎల్కతుర్తి రజతోత్సవ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవేంద్రరావు పిలుపునిచ్చారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని సభ ప్రాంగణం దగ్గర జరుగుతున్నా ఏర్పాట్లను సభా ప్రాంగణానికి శుక్రవారం వెళ్లి పరిశీలించటం జరిగిందని ఎవరికీ ఇబ్బంది లేకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ బాపు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ రజితోత్సవ బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రతి ఒక్క కార్యకర్త ఆదివారం ఉదయం ఇల్లందు క్రాస్ రోడ్డు వద్దకు అధిక సంఖ్యలో పాల్గొనాలని వనమా రాఘవ పిలుపునిచ్చారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 27, ఏప్రిల్ 2025

# కార్పొరేట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'మేడే'ను జరుపుదాం







**వాడవాడలా 'మేడే' జెండా ఎగరాలి**

**అమానవీయ ఉగ్రదాడి కాండిద్దాం**

**కేంద్రం ఏనిర్ణయం స్వాగతిస్తుంది**

**మండలాల కౌన్సిల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మారుస్తూ కార్పొరేట్ జపం వల్లిస్తున్న కేంద్రంలో కార్పొరేట్ ప్రభుత్వాన్ని తట్టిలేపేవిధంగా మేడే ఉత్సవాలు జరుపుకోవాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శనివారం చుంచుపల్లి కమ్మవారి కల్యాణమండపంలో జరిగిన కొత్తగూడెం టౌన్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల సిపిఐ కౌన్సిల్ సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. పాలకులెవరైనా కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలనా సాగిస్తున్నారని ఆరోపించారు. కార్మికులు, ఉద్యోగుల హక్కులను వాడా పారిశ్రామిక, కార్పొరేట్ల కోసం నిర్వీర్యం చేస్తున్నారని, దేశ సంపదను సృష్టిస్తున్న కర్మవర్గ చట్టాల అమలు కోసం ఎర్ర జెండాను చేతబట్టుకొని పోరాడాలన్నారు, ఐక్య పోరాటాలే సమస్యలకు పరిస్కారం మార్గమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ అల్లర్లకు తెరలేపుతోందని, మందబలంతో అడ్డగోలు చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జగిరినా ఉగ్రదాడి అమానవీయమని, దీని ప్రతిఒక్కరు ఖండించాలన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్న సిపిఐ స్వాగతిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో, బస్తీలో, కార్మిక క్షేత్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం మేడే వాల్ పోస్టర్లను విడుదల చేశారు.



ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మండలాల కార్యదర్శులు గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, బొర్రా కేశవరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జి వీరాస్వామి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, మాతంగి లింగయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావమే.. డాక్టరేట్‌కి బాటలు వేశాయి..



**సేవలు ఫలితమే.....డాక్టరేట్ ...**

**అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలకు అరుదైన గౌరవం.**

**ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి చెన్నై ఆధ్వర్యంలో డాక్టరేట్**

**తెలుగు రాష్ట్రాల్లో హరిబాబు కి పలువురి ప్రశంసల వర్షం**

**ఈ స్ఫూర్తి తో సేవలు మరింత విస్తృతం చేస్తా**

**హరిబాబు వెల్లడి**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఓ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు పూర్తి చేసుకుని ఇంతింతై వటుడింతై అన్న చందంగా తాను సంపాదించిన దానిలో సమాజ సేవకు ఉపయోగిస్తూ, తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ అరుదైన గౌరవం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు తాళ్లూరి తిరుణ హరిబాబు. పాల్వంచ పట్టణంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో విద్య, సామాజిక రంగాల్లో అందించిన సేవలకు తమిళనాడు రాష్ట్రం కు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి( ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ ) ఆధ్వర్యంలో శనివారం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు డాక్టర్ అరుణ్ చిన్న దురయ్, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ నరసింహ మూర్తి, డాక్టర్ రవి కుమార్ ల చేతులు మీదుగా డాక్టరేట్ గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ బాల్యం నుంచి ఎదుర్కొన్న ఒడిదుడుకులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న తనం నుంచి పడ్డ కష్టాలు అతన్ని ఉంటది గౌరవ పురస్కారాన్ని అర్హుడిగా మార్చాయన్నారు. అనుకున్నది సాధించడం చదువుకునే వయసు నుంచి అలవాటని, అందుకే విద్యా సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా అందుబాటుకి విద్యను తీసుకొచ్చామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో చదువుకునే విద్యార్థులకు ఆర్థికంగా న వా క రి న న్తు న్నా మ న్నా ర ు. ఎంబీబీఎస్, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు కడుతున్నట్టు గుర్తు చేశారు. గణితంలో స్వయంగా ఇంటర్మీడియెట్ పుస్తకం రచించినట్టు హరిబాబు తెలిపారు. వీటితో పాటు వృద్ధులకు తన వంతుగా దుస్తులు, అన్నదానం ఇతరత్రా సహాయం అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో విద్యా, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్నమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. హరిబాబు డాక్టరేట్ అందుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.




# ఎమ్మెల్యే కోరంను కలిసిన నూతన ఎస్సై శ్రీనివాసరెడ్డి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు ఎస్సై -2 గా పదవి బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీనివాస్ రెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నూతన ఎస్సై శ్రీనివాస్ రెడ్డికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతొ ఒరిస్సా వలస కూలీ మృతి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని సూరారం గ్రామంలో మిర్చి కోతకు వచ్చిన వలస కూలి రవి (25) అనారోగ్యంతో మృతి చెందాడు.గత వారం రోజులుగా రవి అనారోగ్యంతొ బాధ పడుతున్నాడని, ఎండ తీవ్రత విపరీతంగా పెరగడంతొ మృతి చెందిన ఉండవచ్చని సహచర కూలీలు తెలిపారు. రవి మృత దేహాన్ని ఒరిస్సా లోని వారి సొంత ఊరికి తరలించామని వారన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే





**సుజాత నగర్, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించే కార్యక్రమం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని వారి చేతుల మీదులుగా దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రతి రైతు ఇంకుడు గుంతలను తమ పొలంలో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న బోనస్ పొందాలంటే, దాన్యం శుభ్రపరిచి కొనుగోలు కేంద్రమునకు తీసుకురావాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా దాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొనుగోలు నిర్వాహకులు నిర్వహించాలని, ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే బోనస్ కాలంలో అదే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సొసైటీ చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ కొత్తగూడెం సొసైటీ పరిధి లోగల రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి మొత్తం 12 వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలియజేసారు. ప్రభుత్వం మద్దతు ధర పొందాలంటే రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరిచి , 17% వచ్చినాక ఏఈఓటోకెన్ తీసుకోవాలని అలాగే ప్రభుత్వం మద్దతు ధర సన్నాలకి రూ. 2320లు, కామన్ వెరైటీస్ కి రూ 2300 ల చొప్పున ప్రభుత్వ మద్దతు ధర ఒక క్వింటాకు, అలాగే సన్నాలకి అదనంగా క్వింటాకు రూ 500లు బోనస్ వస్తుందని తెలియజేశారు. గత ఖరీఫ్ సీజన్లో కొత్తగూడెం సొసైటీ పరిధిలోని సుమారు 1042 మంది రైతులకు గాను రూ 4కోట్ల బోనస్ చెల్లించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల ఎమ్మార్వో శిరీష్, డిటి మహేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ కార్యవర్గ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, ఏవో నర్మదా, సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు, కర్ణాటక రామచందర్రావు,తిట్ల విజయ కుమారి, పోటు వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, మానిటరింగ్ అధికారి సోమయ్య, ఏఈఓ శరత్ చంద్ర, నరసింహారావు, ప్రనూష, కాంగ్రెస్ సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, రైతు నాయకులు, రైతు లింగం లక్ష్మయ్య, తాళ్లూరి ధర్మారావు, రైతునాయకులు రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ దీపాలు లేక చీకట్లో వాకర్స్






**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రాజీవ్ పార్క్ లో విద్యుత్ దీపాలు లేక వాకర్స్ అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. వేసవి కాలం కావడం పిల్లలకు సెలవులు రావడం ప్రశాంతమైన, ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించాలని పార్కు ను కుటుంబాలతో అనేకమంది దూర ప్రాంతాలనుండి సైతం వస్తున్నారు. అంతే కాకా నిత్యం యోగ, వ్యాయామల కోసం వచ్చేవారు కూడా అనేకులు ఉన్నారు. కనీస సదుపాయాలు కల్పించడంలో మున్సిపాల్ శాఖ విఫలం అయిందని సందర్శకులు అంటున్నరు. సాయంకాలం వేళల్లో విద్యుత్ దీపాలు పని చేయడం లేదని చీకట్లో పార్క్ కి రావాలంటే భయం గా ఉందని మహిళలు వాపోతున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి పార్క్ నిర్మాణం, సుందరికరణ చేసిన అధికారులు కేవలం విద్యుత్ దీపాల విషయంలో జాప్యం ఎందుకు చేస్తున్నారంటు నిలదీస్తున్నారు. అంతే కాకుండ కనీస అవసరాలైన మంచినీళ్ల సదుపాయాలు లేవని మరుగుదొడ్లు కూడా శుభ్రంగా లేవని అత్యవసర సమయాల్లో వీటిని ఉపయోగించికోలేక పోతున్నాం అని అంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పంచింది సకాలంలో వాటి మరమ్మత్తులను జరిపించాలని సందర్శకులు డిమాండ్ చేస్తున్నారు.

# జీవ వైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశు వైద్యుల సేవలు చాలా గొప్పవి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**

**-మూగ జీవాలతో పాటు ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటంలో పశువైద్యుల పాత్ర కీలకం.**

**-ప్రపంచ పశువైద్య దినోత్సవంలో పాల్గొని, రక్త దానం చేసిన జిల్లా కలెక్టర్**












**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పశు పాలకులకు మార్గదర్శకులుగా, మూగ జీవాల పాలిట ప్రాణ దాతలుగా, జీవవైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశు వైద్యుల సేవ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే నని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం స్థానిక డిపిఆర్సీ భవనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పశువైద్య దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, అక్కడ ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరంలో కలెక్టర్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానవాళికి ప్రత్యక్షంగా ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళసే వలను మననం చేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశువైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. మన దేశంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయమని, దీంతోపాటు పశుపోషణ వారి మనుగడలో కీలకమైనదని అన్నారు. వ్యవసాయంతో పాటు, వ్యవసాయ ఆధారిత పనులు చేసే సాంప్రదాయం మన దేశంలో ఉండేదని, వ్యవసాయంలో వాతావరణం, ఇతర ప్రతికూల పరిస్థితుల్లో నష్టం వస్తే రైతులు, పశు పోషణ, అనుబంధ రంగాలతో నిలద్రొక్కుకునే వారని తెలిపారు. బ్రిటిష్ వారు వచ్చాక, వాణిజ్య వ్యవసాయం వైపు మొగ్గుజూపి, స్థానిక వ్యవసాయాన్ని నాశనం చేసి, సాంప్రదాయం మెల్ల మెల్లగా తగ్గుతూ వచ్చిందని అన్నారు. ఆహార భద్రతను నిర్ధారించడం, జూనోటిక్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడం, జంతువుల ఆరోగ్యం, శ్రేయస్సు ను ప్రోత్సహించడంలో పశువైద్య నిపుణుల గొప్ప బాధ్యతను గుర్తించడం కోసం ఈ రోజు వేదికగా ఉంటుందన్నారు. పశు వైద్యులు చేసే పని ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పి ంచాలన్నారు. సమాజాన్ని పశుసంవర్ధక శాఖ కాపాడుతుందని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్న మూగజీవాలపై పశువైద్యులు చూపే దయ, కరుణ, మిగతా వారిలో ఉంటే, గొడవలు, కోపాలు సమాజంలో వుండేవి కావన్నారు. వ్యవసాయం, సమాజాన్ని ఆదుకునే శాఖకు రైతుల తరఫున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. పశుసంవర్ధక శాఖను ఆదుకునే బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని, గ్రామీణ పశుకేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణం చేస్తామని, కావాల్సిన పరికరాలను అందజేస్తామని కలెక్టర్ అన్నారు. సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రపంచంలో వ్యవసాయం సబ్సిడీలపై ఆధారపడివున్నదని, వ్యవసాయ అనుబంధ రంగాలకు మన దేశంలో ఊతం ఇచ్చి, అభివృద్ధి పరిస్తే, ప్రపంచంలో వ్యవసాయంతో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశం నిలుస్తుందని కలెక్టర్ అన్నారు .కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. కె. వెంకటనారాయణ, జిల్లాలో పశుసంవర్ధక శాఖ పరిస్థితి, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు .ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకుని పశువైద్యులు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి కి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన రక్తదాన శిబిరంలో పశు వైద్యులతో పాటు, జిల్లా కలెక్టర్ కూడా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురంధర్, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు డా. శ్రీరమణి, రాష్ట్ర పశువైద్యుల సంఘం అధ్యక్షులు డా. రమేష్ బాబు, పశువైద్య అధికారుల సంఘం అధ్యక్షులు డా. శ్రీనివాస శెట్టి, ఏడి లు డా. కిషోర్, డా. ప్రదీప్, డా. ఉపేందర్, డా. రాజా, వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెక్టార్ అధికారులు సమస్యల తలెత్తకుండా బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

**– పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పోలీస్ కమిషనర్ సునీల్ దత్సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.శనివారం పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు... ఎప్పుడు,ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ అభివృద్ధిపథకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న భూమి వివాదాలు సైతం పెద్ద సమస్యగా తలెత్తే ఆవకాశం వుంటుంది కాబట్టి స్థానిక అంశాలపై పూర్తి అవగాహన వుండాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్ధానికులకు అవగాహన కల్పించి ప్రోత్సాహించాలని అన్నారు.విజబుల్ పోలీసింగ్,పోలీస్ పెట్రోలింగ్ మరింత పకడ్బందిగా అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. సున్నిత అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రాత్రివేళలో నిర్మానుష్య ప్రాంతాలలో గస్తీ పంచాలని, పలు ప్రాంతాలలో ఆసాంఘీక కార్యాకాలపాలపై క్షేత్రస్ధాయిలో దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాత్రి సమయంలో %ూువీ% సెంటర్లు, బ్యాంకులనుసందర్శించాలని, బస్‌స్టాండు, రైల్వే స్టేషన్ల పరిసరాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ రవీందర్ రెడ్డి,సిఐ స్వామి పాల్గొన్నారు.

# డిప్లమా రెగ్యులర్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ( ఎస్బిటిఇటి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిప్లొమా రెగ్యులర్ సి -21 స్కీమ్ IV, V, VI సెమిస్టర్స్ మరియు సి -24 స్కీమ్ II సెమిస్టర్ & ER-2020 I, II ఇయర్ ఎండ్ పరీక్షలు, (ఏప్రిల్ -2025 ) సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఏప్రియల్ 28 ఉదయం 7:00 గంటల నుండి మే 3 సాయంత్రం 7:00 గంటల వరకు సెక్షన్ 163 BNSS యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరిక్షలు జరిగే సమయంలో అయా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటైన ఎగ్జిబిషన్‌లో శనివారం చర్కాపై నూలు వడుకుతున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసి ంగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ కార్యక్రమంలో మంత్రి తుమ్మల ని ఆప్యాయంగా ముందుకు పిలిచి, పలకరించి కరచాలనం చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ

# ఎమ్మెల్యే మాట్లాడుతున్న దృశ్యం..

-ధరణి దొరలకోసం తెచ్చిన చట్టం.

-ప్రజలు కోరుకున్న చట్టం భూ భారతి - ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

-తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారంకు రెండెంచల పద్ధతి - ఆర్డీవో నర్సింహారావు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్







తెలంగాణ రాష్ట్రంలో ధరణి ఆగం అయిపోయిన రైతులు.ధరణి చట్టం దొరల కోసం దొర కేసీఆర్ తీసుకవచ్చారని దానితో పేదలకు ఒరిగిం దేమి లేదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. భూ భారతి చట్టంపై శనివారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన అవగా హన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణితో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద రైతులను అవస్థలు పాలు చేసిందన్నారు. భూమి అనుభవదారుడికి హక్కులు లేకుండా చేసి అమ్ముకున్న పట్టాదారుడిరి ధరణితో పట్టాకట్టారని విమర్శించారు. ఇన్నాళ్లు భూములుండి హక్కులు లేక ప్రభుత్వ నుండి ఎలాంటి లబ్ధిపొందకుండాపోయారన్నారు. ఏజెన్సీలో గిరిజన చట్టాలకు ఎలాంటి భంగం కలగకుండా గిరిజనేతరలకు ఇబ్బంది లేకుండా భూ భారతి రూపకల్పన జరిగిందన్నారు. హక్కులరికార్డులలో కాస్తుకాలం ఉంటే దాని ద్వారా రైతుకు సగం హక్కు వస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.బ్యాంకు రుణాలు రూ.2లక్షల పైబడిన రైతులకు కూడా తప్పని సరిగా ఋణమాఫీ రూ.2లక్షలు చేసే అలోచన ఉందనా న్నారు.అంతకు ముందు ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు మాట్లాడుతూ భూ భారతితో భూ సమస్య పరిష్కారం రెండంచల పద్ధతి వచ్చిందన్నారు. రిజిస్ట్రేషన్, వారసత్వ భూ సమస్యలను ఆర్డీవో, కలెక్టర్ స్థాయి పరిష్కారి ంచబడతాయన్నారు. సాదాబైనామా,అసైన్డ్ భూముల సమస్యలు కలెక్టర్ ,ల్యాండ్ ట్రిబునల్ స్థాయి పరిష్కారం చేస్తారన్నారు. గెట్ల తగాదాలకు చెక్ పెట్టటానికి భూ భారతిలో భూ ఆధార్ తీసుకవస్తుందని దీని ద్వారా భూమి అక్షాంశ,రేఖాంశాలు ఆధారంగా రూపొదిస్తారన్నారు. గ్రామ రికార్డుల నిర్వాహణ పకడ్బాంధిగా నిర్వహించటానికి గ్రామస్థాయి అధికా రులు,సర్వేయర్ల ను నియమించే ఏర్పాటు ఉందన్నారు.రికార్డులను ప్రతి ఏడాది జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు జరిగే బదలాయింపులపై రికార్డులలో నమోదు చేస్తారన్నారు. భూ భారతిలో భూ సమస్య నిర్ధిత 30 రోజులలో పరిష్కారం కావాలని లేకుంటే దరఖాస్తుదారుడికి మ్యూటేషన్ వస్తుందని అధికారులపై చర్యలుంటాయన్నారు.భూ భారతి చట్టంపై సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండలకార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ భూ భారతి తప్పని సరిగా కాస్తుకాలం ఉండాలని,రెవెన్యూ పరిధిని బట్టి అధికారుల నియమకాలు జరగాలన్నారు.పెద్ద సర్వే నెంబర్లలోని భూమి పీవోటీలో పడిరదని వాటిని పరిష్కరించాలన్నారు.కాంగ్రెస్ నాయకులు తలారిచంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు,అడ్డగోడ ఐలయ్య,మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, లు మాట్లాడుతూ భూమి ఉన్న వారికి పట్టాకాలేదని,పట్టా ఉన్నా వారికి భూమి లేదని దీనిని సరిచేయాలన్నారు. ఎండోమెంట్ భూమి ని అక్రమంగా పట్టా చేయించుకున్న వారి పట్టా రద్దుచేయాలని, ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలు గిరిజనేతరులకు కూడా ఇవ్వాలని కోరారు. ఈకార్యక్ర మంలో తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్,ఎంపీడీవో జీ.సురేందర్, ఎంపీవో రవీంద్రప్రసాద్, ఆర్ఐ సామినేని నర్సింహారావు, ఏవో బీ.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం ఆత్మవిశ్వాసం ముందు నిలువదని నిరూపించి చేబ్రోలు నాగరాణి

-ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన చేబ్రోలు నాగరాణి ని సన్మానించిన స్థానికులు



మధిర, సూర్య మేజర్ న్యూస్ : మధిర మున్సిపాలిటీ 21వ వార్డు లో నివాస ఉంటున్నచేబ్రోలు శ్రీనివాస్ రావు వెంకటరమణ దంపతుల కుమార్తె చేబ్రోలు నాగరాణి జూనియర్ లెక్చరర్స్ గా ఎంపిక కావడం పట్ల ఆమె తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుంబానికి చెందిన ఆమె కష్టపడి చదివి ప్రభుత్వ లెక్చరర్ గా ఉద్యోగం పొందడం పట్ల సంతోషపడుతున్నారు. చేబ్రోలు నాగరాణి తల్లిదం డ్రులు కూరగాయల వ్యాపారం చేస్తూ కడుపేదరికంలో జీవితాన్ని గడుపుతూ ఆమెను చక్కని చదువులను చదివించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ తల్లి దండ్రుల ప్రోత్సాహం.. అన్నదమ్ముల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించానన్నారు. పేదరికం ఆత్మవిశ్వాసం ముందు నిలువదని నిరూపించి యువతకు ఆదర్శంగా నిలిచిందని పలువురు అభినందిస్తూ నాగరాణిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ నరసింహారావు 21వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్, 21వ డివిజన్ అధ్యక్షుడు కోట నాగరాజు కొండూరి యల్లమందరావు మోచర్ల సురేష్ రెంటపల్లి ఫ్రాన్సిస్ ఎర్రగడ్డ రమేష్ నల్లబోతుల నరసింహారావు దేవిశెట్టి కృష్ణ వంగూరి గోపి బల్లి విజయకుమార్ మునగంటి సంగయ్య మరీద పరమయ్య దోకుపర్తి సత్యంబాబు మేకల పుల్లయ్య పాల్గొన్నారు

## నేడు గాంధీనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలివేత

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 26) మండల పరిధిలోని కారేపల్లి సబ్ స్టేషన్, 11కేవీ గాంధీనగర్ ఫీడర్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గాంధీనగర్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8-00 గంటల నుండి మధ్యాహ్నం 11-00 గంటల వరకు కొమ్ముగూడెం, ముత్యాలగూడెం, గాంధీనగర్, బస్వాపురం, చర్లపల్లి, చిన్నమడంపల్లి, పెద్దమడంపల్లి, అనంతరంతండా, కొత్తూరుతండా గ్రామాలకు గృహ, వ్యవసాయ వినియోగానికి విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందన్నారు.

## ముఖ్యమంత్రి తినే బియ్యమే మీరూ తింటున్నారు

- అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసు
- జై బాపు.... జై భీమ్....జై సంవిధాన్ కార్యక్రమంలో వక్తలు

ఖమ్మం సూర్య రూరల్ మేజర్ న్యూస్

ఏదులాపురం మున్సిపాలిటీ : ఇందిరమ్మ ప్రభుత్వం అందరినీ సమానంగా చూస్తుందని.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ బియ్యం ఐతే తింటున్నారో అదే సన్న బియ్యం అన్ని వర్గాల ప్రజలు తినాలనే సంకల్పంతో రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని జై బాపు .... జై భీమ్... జై సంవిధాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పి. అనిల్ కుమార్, పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల కో ఆర్డినేటర్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా లో శనివారం రాత్రి జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి చేయడమే తెలుసని... చేసింది చెప్పుకోవడం తెలియదు అన్నారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ , దేశంలో ప్రస్తుతం ఉన్న బీజేపీ ప్రభుత్వాలు చేసింది తక్కువ అయినా తమకు ఉన్న సామాజిక మాధ్యమాల్లో అది చేశాం, ఇది చేశాం అని గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఆ రెండు ప్రభుత్వాలు ఒకటేనని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఆరు గ్యారంటీల హామీ అమలు విడతల వారీగా అమలవుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వాటిని బుట్ట దాఖలు చేసిందని పేర్కొన్నారు. దేశ ప్రజలకు న్యాయం చేయాలని సంకల్పంతోనే జై బాపు... జై భీమ్.... జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశాన్ని గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యక్రమానికి హాజరైన వారికి సూచించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇటీవల జరిగిన కాశ్మీర్ పహల్గామ్ ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## టెర్రరిస్టుల దాడిని ఖండించిన యూత్ అధ్యక్షుడు వేజెండ్ల

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం లో ఈనెల 22వ తేదీన ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన టూరిస్టుల మృతికి నిరసిస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ నిరసన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాల వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని తుది ముట్టించాలని , ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని అన్నారు. అమాయకుల ప్రజల ప్రాణాలను ఉగ్రవాదులు బలి కొనటం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సాయికుమార్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.



## శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి మాల ఎంతో పవిత్రమైనది

-వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మాల ధరించిన స్వాములు..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఏప్రిల్26)మండల కేంద్రమైన సింగరేణిలోని శ్రీ గోవింద మాంబ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బ్రహ్మంగారి దీక్ష మాలధారణ కార్యక్రమం జరిగింది. శనివారం ఆలయ అర్చకులు అనంతోజు తిరుమలా చార్యుల గురు స్వామి ఆధ్వర్యంలో ఎంతో పవిత్రమైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మాల రఘునాథపాలెం మండలం కోయచిలక గ్రామానికి చెందిన భక్తులు వేదమంత్రాల మధ్య ధరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ చైర్మన్ తుమ్మోజు రామమూర్తి ఆరుద్ర బ్రహ్మం,పోలోజు రామాచారి కామేపల్లి సాయిబాబా దేవాలయ ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి ఇమ్మడి తోరణాన్ని బహుకరించిన డాక్టర్ ఇమ్మడి ప్రసాద్



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఇమ్మడి ప్రసాద్ కాకర్లపల్లి రోడ్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రూ..55 వేల విలువగల తోరణం ను శనివారం ఇమ్మడి రంగారావు వారి కుమారుడు ప్రసాద్ స్వామి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు.అనంతరం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల శ్రీనివాసరావు, దోసపాటి ప్రసాద్,భక్తులు ఉన్నారు.

## నేటి బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షులు 'చేబ్రోలు'



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కెసిఆర్ నాయకత్వంలో నేడు వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు సమాయత్తమై పెద్ద ఎత్తున తరలి రావాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు అన్నారు. శనివారం ఆయన సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రతి కార్యకర్త ఈ సభను విజయవంతానికి బాధ్యతను తీసుకోవాలన్నారు.

# ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల సర్వే

### -వచ్చే వానకాలం దృశ్య లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలి,-ఎంపీ ఓ పి ప్రభాకర్ రెడ్డి



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మండలంలో చురుకుగా కొనసాగుతుంది. మండల వ్యాప్తంగా ఆదర్శ గ్రామం పొన్నెకల్ గ్రామంలో 59 మంది లబ్ధిదారులను గుర్తించి పనులు కొనసాగిస్తుండగా. మిగతా 23 గ్రామపంచాయతీలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కోటాలో 557 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి క్షేత్రస్థాయిలో పంచాయతీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామంలో ఎంపీవో , తాళ్లగూడెం ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి శనివారం సమగ్ర సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులను గుర్తించి ఉన్నత అధికారులకు సమాచారం పంపనున్నట్లు పేరొ క్న్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ గూడెం పంచాయతీ కార్యదర్శి విజయ్, మాజీ వార్డు సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య, పంచాయతీ సిబ్బంది పెరుగు వెంకటేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి ఆర్థిక వితరణ

### -మాజీ జడ్పిటీసీ బానోతు కొండా కు ప్రత్యేక అభినందనలు తెలిపిన సిపిఐ నేత 'తోట'



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండలం లోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు గౌతమి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 కి గానూ 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన విషయం తెలుసుకున్న రాపల్లి గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామా ంజనేయులు, సోదరుడు హర్షిక ఆగ్రోస్ ఏజెన్సీ యజమాని తోట నాగకృష్ణ లు రావినూతల గ్రామంలోని విద్యార్థిని గౌతమి ఇంటికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు. రెండు రోజుల క్రితం మీడియా ద్వారా చదువుల తల్లి గౌతమికి ఆర్థిక కష్టాలు వచ్చిన విషయాన్ని మాజీ జడ్పిటీసీ బానోతు కొండా వార్త కథనాల ద్వారా తెలపడంతో వెంటనే స్పందించిన హర్షిక ఆగ్రోస్ ఏజెన్సీ యజమాని తోట నాగకృష్ణ, సిపిఐ జిల్లా వారి కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులుతో కలిసి విద్యార్థిని గౌతమి కి రూ. 10,000లు ఆర్థిక వితరణగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థిని గౌతమి ఓ వైపు తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖంతో ఉండి, మరో ప్రక్క ఆర్థిక కష్టాలు వెంటాడుతున్న చదువు పట్ల ఆసక్తిని పెంచుకొని శ్రద్ధతో తన ప్రతిభను చాటి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించడం ఆషామాషీ కాదన్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని గౌతమి నిరూపించిందన్నారు. విద్యార్థులందరూ గౌతమిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. స్నేహబంధం ద్వారా చేబ్రోలు సైదులు కుటుంబానికి అండగా నిలిచిన మాజీ జడ్పిటీసీ బానోతు కొండా, మిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోతు కొండా సాయి, తరుణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చేయడమే భూ భారతి చట్టం..

### -ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్
### -భూములకు హక్కు కల్పించడమే చట్టం ఉద్దేశం.. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల రైతులు అనేక భూసమస్యలు ఎదుర్కుంటున్నారని ఇందిరమ్మ రాజ్యంలో అలాంటి తిప్పలు ఏమి వుండకుండా చేయడమే భూ భారతి చట్టం యొక్క ఉద్దేశ్యం మని వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తెచ్చిన భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని తహసీల్దార్ రాము అధ్యక్షతన మండల కేంద్రంలోని శ్రీ రామ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్,జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ పాల్గొని భూ భారతి చట్ట%శీ% పై రైతులకు అవగాహన కార్యక్రమ%శీ% పై వివరించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు సాగు చేసుకుంటున్న రైతులకు భూములకు భూ భారతి చట్టం ద్వారా హక్కులు కల్పించాలని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారన్నారు. చట్టంలోని కీలక అంశాలు,రెవిన్యూ రికార్డుల్లో తప్పుల సవరణ,వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు ముటేషన్, వారసత్వంగా వచ్చిన భూములు మ్యూటేషన్,ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమి,సాధా బైనామాల క్రమబద్ధీకరణ,పట్టాదారు పాసుపుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ,గ్రామ రెవిన్యూ రికార్డులు,నకలు పొందడం ఎలా అనే కీలక సమస్యలపై రైతులకు వివరించారు.రైతులు,రైతు సంఘం నాయకులు పలుఅంశాలపై బొంతు రామబాబు,యర్రా బాబు,బండారు నరేష్,దొండపాటి.రమేష్,చలపతి రైతులు మాట్లాడుతూ సింగారాయపాలెం గ్రామంలో వున్న జాగిర్ దార్ భూములను 70సం,,ాల క్రితం అట్టి భూములను కొనుగోలు చేసుకొని సాగు చేసుకుంటు జీవిస్తున్నారని జాగిదార్ వారసులం అంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రస్తుత చట్టంలో పట్ట పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు.భూమి వుండి పట్టా లేనివారు,పట్టా పుస్తకంలో తప్పుగా నమోదైన సర్వే నెంబర్స్,భూ భారతి చట్టం సెక్షన్ 19(1) ,(2)సవరించి అధికారుల తప్పిదంతో కావాలని అక్రమంగా పట్టా పొందిన రైతులపై,సహకరించిన అధికారులకు మినహాయింపు ఇవ్వకు ండా చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువు శిఖ భూములు, ఆక్రవ ణకు గురైన కెనాల్ పరిధిలో ఉన్న భూములు,ప్రభుత్వం కొనుగోలు చేసి ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు ఇచ్చిన సర్వేనెంబర్ లోనే సాగు చేసుకునే రైతు భూమికి అదే సర్వే నెంబర్ వుండటం వల్ల విక్రయించిన సమయంలో రిజిస్ట్రేషన్ విలువ పెరగటం వల్ల రైతులు నష్టపోతున్నారని సవరించాలని సూచించారు.సాధా బైనామా లో దరఖాస్తు చేసిన వారికి ఎటువంటి ఫీజ్ లేకుండా ఉచితంగా చేయాలని, సాగుచేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.భూ భారతి చట్టం ద్వారా భూమి స్థిరత్వం,దాని కొలతలు,భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టా కల్పించుట,పట్టా వున్నాదానికి సాగు చేసే భూమికి వ్యత్యాసం పరిశీలించి అవసరమున్న వద్ద ఎంజైన్మెంట్ సర్వే చేసి ప్రతి రైతుకు న్యాయం చేస్తామని అన్నారు.ఈసదస్సులో ఆర్డీఓ నరసింహారావు,ఎంపీడీఓ రోజా రాణి, ఏ డీ ఏ కరుణశ్రీ, ఏఒ బాలాజీ, ఆర్ ఐ లు అశోక్ కుమార్,చిలకబత్తిని రమేష్,గిరి,జ్యోతి,నాయకులు వడ్డే నారాయణ,సూరంపల్లి రామారావు,పీ ఏ సి ఎస్ చైర్మన్ చేరుకుమల్ల రవి,మాజీ ఎంపిపి గోసు మధు, శ్రీనివాసరావు,చిరంజీవి,నెల్లూరి రమేష్,పొట్లపల్లి శ్రీనివాసరావు,మహేష్,వెంకన్న ,రైతులు పాల్గొన్నారు.

# నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ రజతోత్సవ సభ

**-విజయవంతం చేయండి**

**-మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-**
నేడు వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయ ప్రదం చేయాలని కొత్తగూడెం తాజా మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో పిలుపుని చ్చారు.సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని సభ ప్రాంగ`ణం దగ్గర జరుగుతున్నా ఏర్పాట్లను పరిశీలించటం జరి గిందని ఎవరికీ ఇబ్బంది లేకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తుంది అని అన్నారు.
బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ బాపు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ రజితోత్సవ బహి రంగ సభకు కొత్తగూడెం నియో జకవర్గం వ్యాప్త ంగా అత్యధిక సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమా నులు ప్రజలు అధిక సంఖ ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వేడుకగా యస్.బి.ఐ.టి. కళాశాల వార్షికోత్సవం






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనివర్శిటి ప్రొఫెసర్ డా. అప్పారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రొఫెసర్ మాట్లాడుతూ గడచిన సంవత్సరంలో కళాశాల సాధించిన ప్లేస్మెంట్స్ మరియు జాతీయ స్థాయిలో యస్.బి.ఐ.టి. కనబరచిన ప్రతిభను విని సంతోషించానని, భవిష్యత్తు తరం కళాశాల నుంచే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. తదనంతరం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ. ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని, విద్యార్థి ఎదుగుదలను ఇది నిర్ణయిస్తుందని తెలిపారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కర స్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ అటనామస్ హోదా కలిగిన తమ కళాశాల విద్యార్థులకు అన్ని విధాల తోడుంటుందన్నారు. ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ, అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్మెంట్ వచ్చేలా కృషి చేస్తునట్లు తెలిపారు. తల్లి దండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు సిద్ధంచేసామని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం నుండే కోడింగ్, ఆప్టిట్యూడ్ పై శిక్షణను అందిస్తునట్లు వెల్లడించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్, ఐ.సి.టి. అకాడమి, హనీవెల్, మాంగో డిబి, ఐ.బి.యమ్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో తాము అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకొని విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తునట్లు తెలిపారు. తమ కళాశాల కేవలం డిగ్రీల కోసం కాకుండా పూర్తి స్థాయి ఇంజనీర్లను అందించటానికి అన్ని విధాలా కృషి చేస్తునట్లు తెలిపారు. ప్లేస్మెంట్లలో మహా నగరాలకు దీటుగా నిలిచామని వారు వివరించారు.కళాశాల వార్షికోత్సంలో భాగంగా విద్యార్థులు ప్రద ర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వారు ప్రదర్శించిన బ్రేక్, సోలో, క్లాసికల్ నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీని వాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా.యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.






## కార్తికేయ జన్మదిన సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో చిరుమామిళ్ల కోటేశ్వరరావు, విజయలక్ష్మి ల మనవడు జగదీష్ రమ్యకృష్ణ ల కుమారుడు దీపు కావ్య ల మేనల్లుడు చిరంజీవి కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ కేక్ కటింగ్ చేసి పండ్లు మిట్టయిలు పంచి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిచిరంజీవి కార్తికేయకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## పెహల్గాం ఉగ్ర దాడిలో మరణించిన వారికి ఘన నివాళి



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాశ్మీర్లోని పెహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదుల నిరంకుశత్వ దాడిలో తూటాల కు బలైన 25 మంది భారత పర్యాటకులకు ఘనమైన నివాళి అర్పించారు. అమరులైన వారికి జోహార్లు తెలియజేస్తూ, ఉగ్రవాద చర్యలను రూపుమా పాలని కోరుతూ, భారతదేశం సమైక్యతకు నిదర్శనమని ఏ దేశం భారతీయ`ుల మధ్య విద్వేషాలను పెంచలేదని నినదించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్యనారాయణ రెడ్డి, నాయకులు పెద్ద మళ్ళ మోహన్ రావు, దాసరి మోక్షం, గూడూరు. సత్యనారాయణ రెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, బాణాల రామకోటయ్య పెద్దమళ్ళ రాంబాబు, కంభం లక్ష్మణ్, శీలం బిశ్మారెడ్డి, నాదెండ్ల అప్పారావు,శీలం నరేందర్ రెడ్డి,ఉపెల్లి. జాన్, వేమిరెడ్డి రామిరెడ్డి, గూడూరు నరసింహారెడ్డి, గుర్రాల నాగభూషణ్ రెడ్డి,మిద్దే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ బోరుకు మరమ్మత్తులు



**జూలూరుపాడు,**

**సూర్య(మేజర్ న్యూస్) -**
మండలంలో కొమ్ముగూడెం గ్రామంలో పంచాయతీ బోర్ మరమ్మత్తుకు గురైంది.దింతో గ్రామ ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.గ్రామ ప్రజలు ఎదుర్కొ ంటున్న నీటి సమస్యను గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం ద్వారా తెలిపారు.స్పందించిన అధికారులు శనివారం బోరుకు ప్రెస్సింగ్ చేసి మరమ్మత్తులు చేయించారు. ప్రజలకు నీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్యను పరిష్కరించిన మండల అధికారులకు కొమ్ముగూడెం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ డిఆర్ఎఫ్‌ను ప్రారంభించిన 6వ బెటాలియన్ కమాండంట్ శివ ప్రసాద్ రెడ్డి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
6వ బెటాలియన్ పోలీస్ సిబ్బంది 100 మంది ఇటీవల తమిళనాడు, ఒడ ిస్సా, విజయవాడ ఎన్ డిఆర్ఎఫ్ శిక్షణ కేంద్రా లలో స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్ డిఆర్ఎఫ్) శిక్షణ పూర్తి చేసుకోనీ రావడం జరిగింది. ఈ క్రమంలో తెలంగాణ ఎస్ డిఆర్ఎఫ్ నోడల్ ఇన్చార్జ్ ఎన్.వి సత్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 6వ బెటాలియన్ కమాండంట్ డి .శివ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో బెటాలియన్ స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ డి ఆర్ ఎఫ్ పోలీస్ సిబ్బంది వీధుల గురించి ఎక్కడ ఏ విధమైన విపత్తులు, ప్రమాదాలు , వరదలు, సంభవించిన ఎస్ డిఆర్ఎఫ్ టీం ముందుండి ప్రజలను కాపాడలనే ఉద్దేశంతో నూతన ఎస్ డిఆర్ఎఫ్ టీం ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు అధునాతనమైన ఎస్ డి ఆర్ ఎఫ్ ఎక్విప్మెంట్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీధర్ రాజా , బెటాలియన్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ సురేష్ పాడ్య, ఆర్ఐ లు , ఆర్ఎస్ఐ లు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయ 9వ వార్షికోత్సవ సంబరాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
వియ్యం బంజర గ్రామంలో ఎన్ఎస్పి కాలు వద్ద కొలువైయున్న శ్రీ దుర్గా మల్లిఖార్జున స్వామి వారి దేవాలయంలో శివాలయం తొమ్మిదవ వార్షికోత్సవం సందర ్భంగా పూజ అభిషేక హెూమ కార్యక్రమం పూర్ణాహుతి దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ సోము నాగేంద్ర ఆచార్య నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం బానోత్ జగన్ ప్రారంభించారు. ఆలయ కమిటీ యారం వేంకటేశ్వర రావు ఆచంటి శ్రీను, మిట్టపల్లి నరేంద్ర, వంగా చంద్ర శేఖర్,పర్వతం గంగారాజు,యారం శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

ఆదివారం 27, ఏప్రిల్ 2025

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజవవంతం చేయండి

### టీబీజీకేఏస్ కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

### టీబీజీకేఏస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్న్యూస్)–** నేడు వరంగల్ ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్సవ సభకు సింగరేణి వ్యాప్తంగా టీబిజికేఎస్ నాయకులు కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీబీజీకేఏస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం రామవరం టీబీజీకేఎస్ ఆఫీస్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కాపు కృష్ణ మాట్లాడుతూ సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ బాపు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ రజితోత్సవ బహిరంగ సభకు సింగరేణి వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో టిబిజికెఎస్ కార్యకర్తలు కార్మికులు తరలిరావాలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు భారత్ సమ్మిట్లో విశేష ఆదరణ

### కలెక్టర్ ఆలోచనతో శిల్పారామంలో ప్రత్యేకమైన ప్రదర్శన స్టాల్లు.

### సాంప్రదాయ గద రూపం ఆకర్షణగా.. మహిళా ఉత్పత్తులకు పెరుగుతున్న ఆసక్తి.

### భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు విస్తరిస్తున్న అవకాశాలు.






**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఆదేశానుసారం ఈనెల 26న హైదరాబాద్ శిల్పారామంలో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళల ఉత్పత్తులకు ప్రత్యేకం గా స్టాల్లు ఏర్పాటు చేశారు. గతంలో, కలెక్టర్ ఆలోచన మేరకు, మార్చి 9న హైదరాబాద్ మాదాపూర్లోని నాలెడ్జి సిటీలో నిర్వహించిన "రన్ ఫర్ హర్" కార్యక్రమంలో కూడా జిల్లా మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించి విశేష ఆదరణ పొందిన విషయం తెలిసిందే. ఈ అనుభవంతో మరింత ప్రేరణ పొందిన మహిళలు, ఇప్పుడు భారత్ సమ్మిట్లో మరింత విస్తృత స్థాయిలో తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ నుండి, మహిళా సమాఖ్యలకు చెందిన మహిళలు హాజరై, ఎల్లందు పిండివంటల ప్రదర్శన చేశారు. అదేవిధంగా వెదురు మరియు సిమెంట్తో తయారు చేసిన సంప్రదాయ గదలు, కోయ కల్చరల్ ఆర్ట్స్ అండ్ వుడ్ క్రాఫ్ట్స్ ( జిసిసి), ఐటిడిఏ తయారు చేసిన వివిధ ఉత్పత్తులు కూడా ఈ స్టాల్లో ప్రదర్శించబడ్డాయి. జిల్లాకలెక్టర్ సొంత ఆలోచన మేరకు, వ్యాయామానికి ఉపయోగించే విధంగా వెదురు మరియు సిమెంట్ మిశ్రమంతో రూపొందించిన ప్రత్యేకమైన గదలు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ వినూత్న రూపకల్పన సందర్శకులను విశేషంగా ఆకర్షిం చింది. శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్లకు మంచి స్పందన లభించినట్లు డీపీఎం నాగజ్యోతి తెలిపారు. మహిళలు మరియు గదల తయారీదారుడు కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్పత్తుల ప్రదర్శన ద్వారా భద్రాద్రి కొత్తగూడెం ప్రతిష్టను మరింత పెంచారు.

# ఈనెల 30 న హెడ్ ఆఫీస్ వద్ద నిరసన దీక్ష, మహా ధర్నాను జయప్రదం చేయాలి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కార్మిక సంఘాల జేఏసీ నాయకుల పిలుపు


### పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని కోలిండియా జీతాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు భూక్యా రమేష్, సతీష్ లు పిలుపునిచ్చారు. శనివారం సింగరేణి పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ జెఎసి నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారని, ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని జెఎసి ఆద్వర్యంలో పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ నెల 30 తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన దీక్ష చేపట్టి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గూగులోత్ సక్రాం,సంజీవ్ ,శేఖర్ ,రాజేష్, పద్మ ,భాస్కర్ ,బన్ను బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలుపరచాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, భూభారతి చట్టం లను సమర్ధవంతంగా అమలు పరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, భూభారతి చట్టం, జలసంచై జన్ భాగి దారి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, పామ్ పౌండ్స్ నిర్మాణం, త్రాగునీటి సమస్యల పరిష్కారం పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలన్నారు. జిల్లావ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా వచ్చిన దరఖాస్తులన్నీ త్వరితగతిన పరిశీలన చేపట్టి అర్హుల జాబితా రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ఆయా కార్పొరేషన్ల వారీగా క్షేత్రస్థాయిలో బ్యాంకర్లతో కలిసి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న వారికి వ్యవసాయ ఆధారిత యూనిట్లు స్థాపన చేసేలా అవగాహన కల్పించాలన్నారు. భూమి ఉన్నవారికి ఆయిల్ పంపు, పందుల పెంపకం, పాడి పరిశ్రమ, పవర్ లోడర్ వంటివి భూమి లేని వారికి చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, పిండి మిల్లు వంటి యూనిట్లు స్థాపించడం ద్వారా వారికి లాభదాయకంగా ఉంటుందని తెలియచెప్పాలన్నారు. జల్ సెంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమం లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేపట్టిన నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి జిల్లాలో అమలులో భాగంగా రెవెన్యూ రికార్డులను సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నాన్ డిఎస్ కారణాలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ భూ సమస్యల దరఖాస్తులను నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు తమ పరిధిలో ఉన్నటువంటి రేషన్ కార్డ్ దరఖాస్తులు పరిశీలన, ఎన్నికల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిని పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా త్రాగునీటి సమస్య ల పరిష్కారానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పైప్ లైన్ లో లీకేజీ, పంపుల మరమ్మత్తులు ప్రాతిపదిక మీద పూర్తిచేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నచోట ట్యాంకర్లు తో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలనే ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సమస్య తలెత్తిన వెంటనే మిషన్ భగీరథ అధికారులు దృష్టికి తీసుకురావాలని వాటిని తక్షణమే వారు పరిష్కరించాలని ఆదేశించారు.

# జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కామేష్ జన్మదిన వేడుకలను రద్దు

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ జన్మదినం సందర్భంగా ఆదివారం వారి నివాసంలో జరగవలసిన జన్మదిన వేడుకలను రద్దు చేసినట్లు అయన తెలిపారు. జమ్మూ కాశ్మీర్ లో ఇటీవల ఉగ్రవాదులు జరిపిన దాడుల నేపథ్యంలో,దేశభక్తి భావనతో, బాధిత కుటుంబాల పట్ల గౌరవప్రదమైన సానుభూతితో, రద్దు చేయడమైనదని తెలిపారు. దేశం పట్ల గల ప్రేమను, బాధితుల పట్ల మద్దతును చాటే విధంగా ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు,మిత్రులు ఈ విషయాన్ని గమనించి, జన్మదిన వేడుకలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని మనవి చేసారు. జాతీయ సమైక్యతకు, శాంతికి మద్దతుగా జేబీపీ అంకితభావంతో నిలుస్తుందన్నారు.



## జీఎం సురేశ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐటీకయూసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి లో జనరల్ మేనేజర్ (ఐ.ఇ.డి)గా పనిచేసి త్వరలో పదవి విరమణ కాబోతున్న సురేశ్ ని ఏఐటికయూసి నాయకులు శనివారం కలసి పదవి విరమణ అనంతరం తన శేష జీవితాన్ని కుటుంభ సమేతంగా సుఖసంతోశాలతో, ఆయురారోగ్యలతో ఉండాలని కోరారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటిదయూసి) ప్రధాన కార్యదర్శి, కె. రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మద్ది ఎల్లయ్య, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి, ఎస్.వి.రమణమూర్తి, కెనడి, ఉన్నారు.

# మే 20న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి

### 139 వ మేడే ను సింగరేణి వ్యాప్తంగా విజయవంతం చేయండి

### ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కార్మికుల కు పిలుపు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న దేశవ్యాప్త సమ్మె ను సింగరేణి లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని, అదేవిధంగా 139 వ మేడే ను సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్, ఓసిపి లలో మేడే పతాకాలను ఆవిష్కరించి చికాగో అమరవీరులకు నివాళులు అర్పించి ర్యాలీలు, సభలు నిర్వహించి ఘనంగా మేడే వేడుకల ను జరుపుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం కొత్తగూడెం ఏరియా లోని సెంట్రల్ వర్కు షాప్ నందు ఏఐటియుసి ఆద్వర్యంలో జరిగిన ద్వారా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కుల ను, 44 కార్మిక చట్టాలను కేంద్రం లో ఉన్న బిజేపి ప్రభుత్వం చట్ట సవరణ ద్వారా నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాల వల్ల కార్మికులు ఇప్పుడు అనుభవిస్తున్న హక్కులు ఉండవని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సమ్మె హక్కు, బోనస్, వేతనాల పెంపు తదితర సౌకర్యాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు పిలుపు నిచ్చాయని, కనుక సింగరేణి లో కూడా సమ్మె ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా కార్మికుల దినోత్సవం మేడే ను సింగరేణి వ్యాప్తంగా ఎర్ర జెండా లను ఎగుర వేసి ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలకు బుద్ది చెప్పాలని ఆయన పేర్కొన్నారు. మేడే సందర్భంగా సింగరేణి ని కాపాడుకునేందుకు ప్రతి కార్మికుడు ప్రతిన పూనాలని ఆయన అన్నారు. ముఖ్యంగా సింగరేణి కి నూతన గనులు వచ్చే విధంగా పోరాటాలు నిర్వహించాలని, బొగ్గు తీసె పనుల్లో పర్మనెంట్ కార్మికుల నే నియమించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి చెల్లించాల్సిన దాదాపు రూ 40వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు మరియు నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై మే 20 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచి కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, రామ్ శంకర్, క్రిస్టోఫర్, రవీందర్, పల్నాటి ప్రశాంత్, రమేశ్, శ్యామ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో ఘనంగా "రుద్రహెూమం"





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** మానశివరాత్రిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు "రుద్రహెూమం" ఈ రోజు ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవమూర్తులను దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజలు జరిపి అనంతరం రుద్రహెూమం నిర్వహించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ రుద్రహెూమంలో ముగ్గురు దంపతులు పాల్గొన్నారు. అనంతరం రుద్రహెూమంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు ఆశీర్వచనంతో పాటు శేషవస్త్రప్రసాదము అందచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

### శనిత్రయోదశి సందర్భంగా ఆలయంలో శనిశ్వరునికి తైలాభిషేకం

"శనిత్రయోదశి" సందర్భంగా ఉదయం శనిశ్వరుడిని తైలాభిషేకం" దేవస్థాన అర్చకులచే నిర్వహించారు.

## అమాయకులపై ఉగ్రవాదుల కాల్పులు క్షమించరాని నేరం









### పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరకంగా కొవ్వొత్తులతో ర్యాలీ

### అమరవీరుల స్తూపం వద్ద ఉరి తో దిష్టిబొమ్మల దహనం

### కాల్పుల్లో మృతి చెందిన వారికి నివాళులు

### పెద్దిరెడ్డి గోపి, నమ్మి జగదీశ్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్ ఆధ్వర్యంలో 500 మందితో భారీ ర్యాలీ

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనను నిరసిస్తు పెద్దిరెడ్డి గోపి, నమ్మి జగదీశ్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్ ఆధ్వర్యంలో 500 మందితో కలిసి తీవ్రవాదుల దిష్టిబొమ్మలను ఉరికి వేలాడదీసి స్థానిక రైతు బజార్ నుండి రైల్వేస్టేషన్, సూపర్ బజార్ మీదుగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారత్ మాతాకీ జై, పాకిస్తాన్ డౌన్ డౌన్, టెర్రరిజం నశించాలనే నినాదాలతో భారీ క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి చంపేయడం క్షమించారని నేరమని పేర్కొన్నారు. అమాయక భారత పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సరైనది కాదన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల చొరబాటును వెంటనే నిర్మూలించాలని ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**-మతోన్మాద ఉగ్రవాద దాడిని ఖండించండి**

**-ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి**

**-విద్యార్థుల బోధన ఫీజులను తక్షణమే విడుదల చేయాలి,-విద్యారంగానికి బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలి,-యంగ్ ఇండియా గురుకుల పాఠశాల విధి విధానాల్ని ప్రకటించాలి,-ఏఐఎస్ఎఫ్‌రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం శాతం నిధులు కేటాయించాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసీ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ని తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ,కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఖమ్మం కేంద్రంలో యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని తక్షణమే యూనివర్శిటీ ఏర్పాటు కు జిల్లా మంత్రులు చొరవ తీసుకొని హామీ ని నెరవేర్చలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో యూనివర్శిటీలు ఉన్నాయని ఖమ్మం జిల్లా మాత్రమే ఏర్పాటు చేయలేదని అన్నారు.2008లోనే నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని ఖమ్మంలో ప్రకటించి,విస్మరించిన విషయం గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని కోరారు 2025,26 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు దోపిడీతో విద్యా వ్యాపారం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు దందా కు పాల్పడుతున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయలు 30 శాతం 2022 -23 గాను 20 శాత ం2023 -24 మొత్తం. బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిర్వదిక బంద్ నిర్వహించారన్నారు.ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికే గత మూడు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని, అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించి విద్యారంగాన్ని , ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలహీన పరచడం బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లో విద్యరంగానికి అధిక నిధులు కేటాయించారన్నారు విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి విద్య రంగానికి పెద్దపీఠ వేయాలన్నారు. ఎవరి మెప్పుకోసం కేంద్ర ప్రభుత్వం యుజిసి ముసాయిదా నిబంధనలు ప్రతిపాదనను తీసుకొస్తుందని ఇది రాజ్యాంగ మూల సూత్రాలను బలహీన పరచడమే కాకుండా భారత రాజ్యాంగం పై దాడి చేసే విధంగా యుజిసి ముసాయిదా నిబంధనలు ఉన్నాయని వారు తెలిపారు. ఫెడరల్ హక్కులను కాలరాసే ప్రభుత్వ యూనివర్సిటీలను మూసివేసే కుట్రలకు యూజీసీ తెరలేపిందన్నారు.వైస్ ఛాన్సలర్ ను గవర్నర్లకు కట్టబెట్టే ఆలోచన చేస్తుందని వారు విమర్శించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సమీకృత గురుకులాలు ఏర్పాటు తో ప్రభుత్వ పాఠశాలలో మూసివేతకు పన్నాగం పన్నుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సమకృత గురుకులాలను ఆహ్వానిస్తున్నామని కానీ అదే సమయంలో ప్రస్తుతం ప్రభుత్వం నడుపుతున్న మిగతా గురుకులాల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించకుండా సమకృత గురుకులాలు ఎలా నిర్వహిస్తారు అన్నారు ప్రతి గ్రామంలో ప్రతి తండాలో ఒక ప్రభుత్వ పాఠశాలలో కచ్చితంగా ఉండాలనే ఒకవైపు ప్రభుత్వం చెబుతూనే మరోవైపు సమకృత గురుకులాలో వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ దాడిని ఖండిస్తూఅత్యంత విషాదకరం ఈ ఘటన చోటు చేసుకో వడం బాధాకరమన్నారు ఉగ్రవాదాన్ని అంతం చేయాలని అన్నారుఉగ్రమూకలను కఠినంగా శిక్షించి దేశ సమగ్రతను సమైక్యతను పరిరక్షించడానికి కేంద్ర ప్రభుత్వం అదే విధంగా కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు ముఖ్యంగా మన దేశంలో మత ఉన్మాదం పెట్రేగిపోతుందన్నారుమతం పేరుతో జరిగే ఏ ఉన్మాదానైనా సరే వ్యతిరేకించాల్సిందేనన్నారు. అది ఇస్లామిక్ ఉగ్రవాదమైన, హిందూ మతోన్మాదమైన, క్రిస్టియన్ మారనకాండ అయినా వామపక్ష భావజాలం కలిగిన ఏఐఎస్ఎఫ్ గా తాము కచ్చితంగా వ్యతిరేకిస్తామన్నారు. ఏఐఎస్ ఎఫ్ ఏ మతానికి వ్యతిరేకం కాదని, మతం పేరుతో జరిగే ఉన్మాదానికి, మూఢత్వానికి వ్యతిరేకం అన్నారు.మతం పేరుతో భారతదేశం లోని అమాయకులను చంపుతుంటే వ్యతిరేకించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందనాన్రు. రాజకీయాలకు మతాన్ని పులమటం, ఎన్నికల సమయంలో కొన్ని మతాలను ఉద్దేశించి ఉద్దేశ ప్రసంగాలు చేయటం కారణంగా మత ఉన్మాదం రేకెత్తిందని వారు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మతోన్మాదులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మతోన్మాదుల దాడిలో మరణించిన అమరవీరులకు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర సమితి తరపున ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి. అన్వర్ మాగం లోకేష్ జిల్లా సహాయ కార్యదర్శులు నాగుల మేర మధు శివ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజు గోపి ప్రతాప్ రాకేష్ గణేషు ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు..

# కార్పొరేట్ హెయిర్ సెలూన్ లను అడ్డుకోవాలి

**-నాయి బ్రాహ్మణ సంఘం నగర కమిటీ అధ్యక్షుడు జగదీష్**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

కార్పొరేట్ హెయిర్ సెలూన్ ల వల్ల నాయి బ్రాహ్మణుల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయని నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యలమందల జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో జయనగర్,మమత రోడ్డు సహా నలువైపులా కార్పొరేట్ హెయిర్ సెలూన్ లు కొత్త కొత్త హంగులతో పుట్టుకొస్తున్నాయని,ఫలితంగా నాయీ బ్రాహ్మణులు ఉపాధి లేక ఆర్థికంగా నలిగిపోతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా రెండు కార్పొరేట్ హెయిర్ సెలూన్ ల ఎదుట ధర్నా చేపట్టారు.క్షవర వృత్తి అనేది పూర్తిగా కులవృత్తి అని,వారసత్వంగా వస్తున్న ఈ కులవృత్తి ని నమ్ముకొని వేల కుటుంబాలు ఉన్నాయని,కులవృత్తి తప్ప మారేపని నాయీ బ్రాహ్మణులకు తెలియదని అన్నారు.ప్రభుత్వాలు కుల వృత్తులను ప్రోత్సహిస్తుంటే కార్పొరేట్ శక్తులు అడ్డుకుంటున్నాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే కార్పొరేట్ హెయిర్ సెలూన్ లకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో నగర కమిటీ నాయకులు,సంఘ సభ్యులు పాల్గొని,విజయవంతం చేశారు.

# వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు...

**-ఏడీఈ కోక్యానాయక్**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**

100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లోవోల్టేజీ సమస్య తీరుతుందని కోక్యానాయక్ పేర్కొ న్నారు. మండల కేం ద్రం లోని అరుణ ఎస్టేట్ లో కొత్తగా ఏరా ్పటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను ఏడీఈ కోక్యానాయక్ బుధవారం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో నగరంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. ఏప్రిల్ నెలకు ముందే విద్యుత్ డిమాండ్ పెరుగుతుందన్నారు. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌తో వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.డిమాండ్ ఎక్కువగా ఉన్న లైన్లలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని.. లో వోల్టేజీ సమస్యను పూర్తిగా అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్,లైన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య, జేఎల్ఎం బాలాజీ,నెల్లూరి సత్య నారాయణ, అర్వపల్లి వెంక టేశ్వర్లు, కందుల వెంకన్న,విద్యుత్ సిబ్బంది శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమాఖ్య కొత్త సారథులు ఎన్నిక



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని భైరవునిపల్లి గ్రామ సమాఖ్య సంఘం చైతన్య గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు గా మల్లెబోయిన పుష్ప,ఉపాధ్యాక్షురాలిగా కుక్కల మణేమ్మ,కార్యదర్శి గా ఆలేటి శ్రీ లక్ష్మీ,సహాయ కార్యదర్శి గా పూజల భాగ్యమ్మ, కోశాధికారిగాపొట్టపింజర రజనీ, లు అదేవిధంగా ఓం సాయి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు గా బోమ్మ కవితా,ఉపాధ్యాక్షరాలుగా గండు మౌనీక,కార్యదర్శి గా బాలేబోయిన దివ్య శ్రీ, కోశాధికారిగా బాలిన సూజత లు ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో ఐకేపీ సీసీ లు వడ్లమూడి వెంకట్రావమ్మ,పెద్దపాక వెంకటేశ్వరరావు,వీఓఏలు మరికంటి శైలజ,గోపి నాగలక్ష్మి,గ్రూప్ లీడర్లు బుర్ర విజయమ్మ, పొలంపల్లి సునిత,ఆలేటి అలివేలు,కుంచం రాంబయి,బాలిన లలిత, బాలిన నాగలక్ష్మి చల్లా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను విస్మరిస్తే పతనం తప్పదు



**-పేదల ఆయువు ఎర్ర జెండానే,-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**-వరద నర్సింహారావు సహా సిపిఐలో వందలాది మంది చేరిక**

**-ఖమ్మంలో భారీ ప్రదర్శన**

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఉన్మాదం దేశానికి ప్రమాదకరమని దేశ భవిష్యత్తుకు అది గొడ్డలి పెట్టుగా మారనుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఉన్మాదానికి, టెర్రరిజానికి మతం ప్రాధాన్యత కాదని అలజడి సృష్టించడం ప్రజలను హింసించడమే దాని లక్ష్యమని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీలో ఖమ్మం – నగరానికి చెందిన వరద నర్సింహారావు సహా వందలాది మంది సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా ఖమ్మం ముస్తఫానగర్ సెంటర్ –నుంచి అల్లిపురం రోడ్డులోని బహిరంగ సభా స్థలి వరకు డప్పు, కోలాట దళాలు వందలాది మంది కార్యకర్తలతో ప్రదర్శన – నిర్వహించారు. సిపిఐ నగర కార్యదర్శి ఎస్కే జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో సాంబశివరావు మాట్లాడుతూ ఉన్మాదులకు –మతం లేదని గతంలో అనేక మంది ప్రముఖులను హతమార్చిన విషయంలోనూ ఇది రుజువైందన్నారు. టెర్రరిజం విషయంలో –ఒక మతాన్ని బూసిగా చూపడం సరి కాదన్నారు. టెర్రరిస్టు దాడిని అంచన వేయడంలోనూ, అడ్డుకోవడంలోనూ వైఫల్యం చెందిన –తర్వాత దేశ ప్రజల ఆలోచనలను మళ్లించే రీతిలో మోడీ, అమిత్ లాంటి నేతలు ప్రకటనలు చేస్తున్నారని ఇది సరి కాదని –ఆయన స్పష్టం చేశారు. విభిన్న మతాల, కులాల, భాషల సమ్మిళితమైన భారతదేశంలో ఏకపక్ష విధానాలు దేశ విచ్చిన్నానికి దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. ఉన్మాద మూరు?ల చేష్టలను ఒక మతానికి, ప్రాంతానికి ముడి పెట్టడం సరికాదన్నారు. పెహల్గాం ఘటనలో ముస్లిం టెర్రరిస్టులు కాల్చి చంపితే అదే ఘటనలో గాయపడిన వారికి అనేక మందికి ముస్లింలు సేవలు అందించి ప్రాణాలు కాపాడరన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. ప్రజలను విస్మరించి పాలన చేస్తున్న మోడీ తన అనుకూలురైన సంస్థల అధిపతులకు మేలు చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టుల అవసరం ఈ దేశంలో పెరుగుతుందన్నారు. లౌకిక, ప్రజాస్వామిక వాదులు కమ్యూనిస్టుల అవసరాలను గుర్తిస్తున్నారని ఈ దేశ ప్రజలు కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తించిన నాడు ప్రజా –వ్యతిరేకులకు గుణపాఠం తప్పదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని తిరిగి ప్రజల విశ్వాసం పొందాల్సిన అవసరం పాలకులకు ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పేదల పక్షాన పోరాడుతుందని ప్రజల సంక్షేమమే కమ్యూనిస్టుల – లక్ష్యమన్నారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలన్నారు. కమ్యూనిస్టులకు మాత్రమే దేశ ప్రజలను చైతన్యపరిచే శక్తి ఉందని ప్రజలు చైతన్యవం తులైతే టెర్రరిజం – మూలాలు ఉండవని కూన ంనేని తెలిపారు. నిరంతరం ప్రజల చైతన్యం కోసం, హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతు ందన్నారు. రాజకీయాలు కలుషితం అవుతున్నా యని ఫిరాయి ంపు దారులు పెరిగి ప్రజల –మనో భావాలను హేళన చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ద్రోహం చేసిన ఎవరిని వదిలేది లేదన్నారు. అధికారం శాశ్వతంకాదని ప్రజల పక్షాన పనిచేయడమే అతి గొప్ప అధికారమని ఆయన తెలిపారు. వరద నర్సింహారావు సహా వందలాది మందికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్ ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, వరద నర్సింహారావు తదితరులు ప్రసంగించగా ఈ సమావేశంలో రాష్ట్ర సమితి – సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు –నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తోట రామాంజ నేయులు, మిడికంటి వెంకటరెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, తాటి నిర్మల, బోడా వీరన్న, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాలరామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. భారీ ప్రదర్శన :సిపిఐ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ముస్తఫానగర్ సెంటర్ నుంచి అల్లిపురం రోడ్డులోని బహిరంగ సభాస్థలి వరకు భారీ బహిరంగ సభ జరిగింది. డప్పు, కళా నృత్యాలు, కోలాటం దళాలు నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జెండా. ఊపి ర్యాలీని ప్రారంభించారు. అగ్రభాగాన సిపిఐ జిల్లా నాయకత్వం నడవగా పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రదర్శనలో.









## రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు అంజని ఆధ్వర్యంలో

**-కశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ**

**-మండల కేంద్ర లో నాయకులు శాంతి ర్యాలీ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పౌరులు మరణించడాన్ని నిరసిస్తూ నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో కొవ్వొత్తుల తో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఉగ్రదాడి లో మరణించిన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరణించిన ఒక్కో కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం యాభై లక్షలు ఏక్స్గ్రేషియా ఇవ్వడం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా కేంద్రం సరైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలులో రైతులుకు ఇబ్బందులు కలిగించవద్దు

**-రహదారుల వెంట ఎక్కడ చూసిన దాన్యం రాశులు ఉన్నాయి**

**-నేటి వరంగల్ సభ ను విజయవంతం చేయాలి**

**-పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కొనుగోలు లో జాప్యం వలన ఎక్కడి ధాన్యం అక్కడే నిలిచిపోయాయని అన్నారు.ఏ రహదారి చూసిన ధాన్యం రాశులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.కొనుగోలు పై అధికారులు దృష్టి సారించి వేగవంతంగా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆదివారం జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవం సభ ను – విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కనివినీ ఎరగని రీతిలో సభ జరుగబోతుందని అన్నారు. పాలేరు నుంచి 15 వేల మంది తరలివెతున్నారని అన్నారు.ఈ సభ ఆరంభం మాత్రమేనని అన్నారు. గతంలో పాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య,కార్యదర్శి వెన్నబోయిన శ్రీనివాస్, అనగాని నరసింహారావు, కోటి శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ,షేక్ హుస్సేన్,కాసాని నాగేశ్వరరావు,మాదాసు ఆదం,ఎస్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ టెర్రరిస్ట్ దాడికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి, కేంద్ర హెూం మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**-బివేజెండ్ల సాయికుమార్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో ఈనెల 22వ తేదీన టెర్రరిస్టుల కాల్పుల్లో చనిపోయిన అమాయకులైన పర్యాటకుల మృతికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాలు వెంటనే రాజీనామా చేసి తమ నిబద్ధతను చాటుకోవాలని, లేనిపక్షంలో యావత్ దేశానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భద్రత లోపాలను కపిపుచ్చు కోవటానికి మీడియాను అడ్డం పెట్టుకొని ఈ దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని, పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలకి దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం కేంద్రంలో



బడ్జెట్ లేదు అనే నెపంతో గత నాలుగు సంవత్సరాల నుండి ఆర్మీ రిక్రూట్మెంట్ నిలిపివేశారని, సరిహద్దుల్లో సైనికుల కొరత వల్లనే ఈ దాడి జరిగిందని, సమయానికి సైనికులు అక్కడ ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని సాయి అన్నారు. ఇంత పెద్ద దాడి జరిగే వరకు కేంద్ర నిఘా వ్యవస్థలు ఏమి చేస్తున్నాయని, ఇది ముమ్మాటికీ నిఘా మరియు భద్రత లోపమేనని, ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మేలుకొని ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని వేజెండ్ల సాయికుమార్ అన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 27 ఏప్రిల్ 2025

## పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**-బిపి.ఆర్.టి.యు అర్బన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాస్,బి.రవి కిరణ్**




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్, టీఎస్ జి ఎల్ ఐ, మెడికల్ రీయంబర్స్మెంట్ , సరెండర్ లీవ్, తదితర బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పిఆర్టియు ఖమ్మం అర్బన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుడి పూడి శ్రీనివాసరావు ,బి రవికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. శని వారం జరిగిన మండలకార్యవర్గ అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 5 డీఏలను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా సమగ్రకుటుంబ సర్వే చేసిన వారికి రెన్యుమరేషన్ వెంటనే విడుదల చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెచే సిన కాలానికి వెంటనే వేతనం చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పారుపల్లి వెంకటేశ్వర్లు, సిబ్బంది సత్యనారాయణ, రంగారావు, అచ్యుతరావు మురళీక్రిష్ణ, దుర్గయ్య,రాములు, ఆదినారాయణ, నవీన్ కుమార్, కే వెంకటకుమారి, కరుణ, ధనలక్ష్మి ,జి జ్యోతి నాగిరెడ్డి, ,బి జయ, పాల్గొన్నారు.

## మతోన్మాదాన్ని తరిమికొట్టాలి

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

దేశంలో ఉగ్రవాదాన్ని తరిమి కొట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డి సీ సీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పహిల్గమ్ ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. దేశంలో అలజడి సృష్టించడానికి మతవిద్వేషాలు రగిలించడానికి ఉగ్రవాదులు చేసిన ఈ ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోదని దేశంలో ప్రజలు అందరూ ఈ సంఘటనతో ఐక్యం అవుతున్నారన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ఉగ్రవాదులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదులు ప్రవేశించకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 370 ఆర్టికల్ కాశ్మీర్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని భారత్ ను విచ్చిన్నం చేయడానికి పక్క దేశాలు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని వీటి నుండి దేశాన్ని కాపాడుకొని ప్రజలను సురక్షితంగా కాపాడటంలొ కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నిఘా వ్యవస్థ నిద్రావస్తలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే అని పేర్కొన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదులను ఏరివేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ఈ దేశం నుండి ప్రతి పౌరుడు తరిమికొట్టే విధంగా స్వీయ యుద్ధం చేయాలని ప్రకటించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్. ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు. బానోత్ నరసింహ నాయక్. మత్స్య సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు. శీలం పుల్లయ్య. కిషన్ నాగ శంకర్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా రహిత సమాజం కోసం కలిసికట్టుగా పని చేద్దాం

**-ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఎస్బీ సీఐలు రాజిరెడ్డి, హనోక్**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

తలసేమియా రహిత సమాజం కోసం కలిసికట్టుగా పనిచెద్దామని ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఎస్బీ సీఐలు రాజిరెడ్డి, హనోక్ పిలుపునిచ్చారు. మే 8 ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని రితన్య ఆసుపత్రిలో గల సంకల్ప తలసేమియా డేకర్సెంటర్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, చిన్నారులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి మే 8 వరలకు సంకల్పం సంస్థ పలు కార్యక్రమాల ద్వారా తలసేమియాపై ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. చిన్నారుల పాలిట శాపంగా మారుతున్న తలసేమియా వ్యాదిని అరికట్టేందుకు సమాజాలను ఏకం చేయడం సంస్థ గొప్పదనమని అన్నారు. సంకల్పకు ప్రతి వర్గం నుండి సహకారం అందించాలని కోరారు. తమ శాఖ ద్వారా చిన్నారులకు అవసరమైన సమయాల్లో రక్తదానం చేస్తామని తెలిపారు. చిన్నారులు క్రమం తప్పకుండా మందులు వేసుకుంటూ వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.రవిచంద్ర, పి.పావని, పి.అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సిసి ఫైరింగ్‌లో మొదటి దశలో సెలెక్ట్ అయిన దరిపల్లి విద్యార్థి





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

ఇటీవల ఖమ్మం రఘునాధపాలెం మండలం జింకల తండ లో ఎన్సిసి 11(టి) బెటాలియన్ ఖమ్మం వారు నిర్వహించిన మొదటి దశ ఫైరింగ్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఫైరింగ్ రేంజ్ లో దరిపల్లి విద్యాసంస్థల విద్యార్థి పి మణిదీప్ మంచి ప్రతిభను చాటారు. ఈ ఫైరింగ్ లో వివిధ కళాశాల నుంచి ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు హాజరై తమ ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఫైరింగ్ లో మొదటి దశలో సెలెక్ట్ అయిన దరిపల్లి ఎన్సిసి విద్యార్థి పి మణిదీప్ ను అభినందించారు. ఎన్సిసి విభాగాన్ని డేర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయటం శుభపరిణామమని ఎన్సిసిలో మంచిగా తర్ఫీదు పొంది డేర్ కళాశాల విద్యార్థి టీ మణిదీప్ మంచి సత్తా చాటి కళాశాలకు మంచి పేరు తీసుకొని వచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థి టీ మణిదీప్ ను అభినందించడమే కాకుండా కళాశాల రోల్ ఆఫ్ హానర్ నందు మణిదీప్ పేరు శాశ్వతంగా లిఖించబడుతదని తెలిపారు. ఢిల్లీ ట్రైనింగ్ క్యాంప్ కోసము కష్టపడుతున్నానని ఈ సందర్భంగా మణిదీప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్,ఎన్సిసి కోఆర్డినేటర్ శిరీష, అకడమిక్ ఇంచార్జ్ శిరీష, నవీన్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

## లాంగ్ టర్మ్ పేరుతో నడుపుతున్న ఇంటర్మీడియట్ కళాశాలపైచర్యలు తీసుకోవాలి

**-విద్యాశాఖ మంత్రిని నియమించాలి**

**-.పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి జి.మస్తాన్**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



ఖమ్మం నగరంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ లెనిన్ నగర్ పార్టీ ఆఫీసులో పి డి ఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది..ఈ సందర్భంగా. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిజి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలు కళాశాలలకు సెలవులు ప్రకటించిన ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు లాంగ్ టర్మ్ పేరుతో ఇంటర్మీడియట్ సెకండియర్ క్లాసులను నడుపుతున్నాయని, విచ్చలవిడిగా ఫీజుల వసూళ్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం నర అయినప్పటికీ ఇంతవరకు విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం అన్నది చాలా సిగ్గు చోటు మరోపక్క విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ ,ప్రైవేట్ కార్పొరేట్ యజమాన్యం వీటిపై చర్యలు తీసుకోకుండా పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని,ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల సెలవులు ప్రకటించిన విద్యార్థులకు లాంగ్ టర్మ్ పేరుతోనే విద్యాసం స్థలు కొనసాగిస్తున్నాయని వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనుమతులు లేకుండా నడిపిస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని వాటిని గుర్తింపు రద్దు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని,ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. అద్దె భవనాలు తో నడుపుతున్న హాస్టల్స్ గురుకులాలాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వేసవి సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో. పి డి ఎస్ యు నాయకులు సాగర్ భాను గాంధీ సంపత్ పాల్గొన్నారు..

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

### -నిర్వహించిన ఖమ్మం రూరల్ మండల మరియు ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**

భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ గారు చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ,పాలేరు నియోజకవర్గ ఇంచార్జి మల్ రెడ్డి. రామి రెడ్డి,రాష్ట్ర ఇంచార్జి సభ్యులు పులి.అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ గారి శాంతి సందేశం, అంబేద్కర్ గారి సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు, గ్రామ స్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని, ఈ సందర్భంగా తెలియజేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంబంధిత సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పెద్దతండ సెంటర్ నుండి నాయుడుపేట అంబేద్కర్ బొమ్మ వరకు కాశ్మీర్ పెహల్గాం టెర్రరిస్ట్ ల ఎటాక్ లో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం కోవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బాల.సౌజన్య, ఓబిసి చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క.శేఖర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం.వెంకట్ రెడ్డి,మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది.మల్లా రెడ్డి,ధారావత్.రామ్మూర్తి,భూక్యా.సురేష్ నాయక్,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్.కిరణ్ కుమార్,మండల నాయకులు,మున్సిపల్ నాయకులు, పత్రిక మిత్రులు, యూత్ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఖమ్మం నియోజకవర్గం నుండి వేలాదిగా తరలిరండి..మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

రేపు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి నందు జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు కోరారు.మమత క్యాంపస్ నందు తన నివాసంలో జరిగిన కార్పొరేటర్లు డివిజన్ మరియు గ్రామాల ఇంచార్జ్ లతో సమావేశం నిర్వహించారు. ఉదయం 9.00గంటలకు అన్ని డివిజన్లు/గ్రామాలలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేసి సకాలంలో సభకు బయలుదేరాలని అన్నారు.ఈ సభకు ప్రజలు లక్షలాదిగా తరలి వస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపు వాగ్దానాలతో విసుగు చెందారని మరలా కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు.ఆటో యూనియన్ సత్తార్ మియా ఆధ్వర్యంలో 50కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మండల అధ్యక్షుడు వీరునాయక్,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల



నాగభూషణం,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,వ రాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పల్లా రాజశేఖర్,మద్దినేని వెంకట్ రమణ కార్పొరేటర్లు,నాయకులు పాల్గొన్నారు.

---

# పహల్గామ్ ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తులతో ముస్లింల ప్రదర్శన

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

పహల్గాం లో ఇటీవల అమాయక పర్యాటకులను ఉగ్ర వాదులు ఆ కారణం గా హత మార్చడాన్నీ నిరసిస్తూ శుక్రవారం రాత్రి ఖమ్మం నగరంలో ముస్లిం సోదరులు ప్ల కార్డులు తో పాటు కొవ్వొత్తులతో ప్రదర్శన తలబెట్టారు. జమియత్ ఉలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో స్థానిక ఉర్దూ ఘ ర్ షాది ఖానా నుండి పాత బస్టాండ్ మీదుగా మయూరి సెంటర్ వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించి, ఉగ్ర వాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భం గా జమియత్ ఉలేమా ఏ హింద్ జిల్లా అధ్యక్షులు మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాష్మీ మాట్లాడుతూ నిష్కారణంగా అమాయకులు హతమార్చిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ముఫ్తీ జలాలొద్దీన్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఈ మారణ హెూమాన్ని ఖండించాలని సూచించారు . ప్రముఖ విద్యా వేత్త , న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్ మాట్లాడుతూ అమాయక పర్యాటకులను హతమార్చిన ముష్కరలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మరణ హెూమం మానవత్వానికే మాయని మచ్చగా అభి వర్ణించారు. మృతి చెందిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పర్యాటకులు పెద్ద ఎత్తున వస్తున్న సందర్భంగా భద్రతా చర్యలు చేపట్టకపోవడం , ఆర్మీలో 1. 80 లక్షల పోస్టులను భర్తీ చేయకపోవడం కారణంగా ముష్కరులు చెలరేగి




పోయారని అన్నారు. అదునాతమైన ఆయుధాలు , విస్తృత స్థాయిలో బలగాల మోహరింపు ఉంటే ఈ స్థితి దాపురించేది కాదని తెలిపారు. ఈ ఘటన అనంతరం హిందూ ముస్లిం ఐక్యతకు , మతసామరస్యా నికి కృషి చేయాల్సిన సమయంలో దీనిని మతం రంగు పులమడం ఆందోళన కలిగించే చర్యగా పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయం లో తన అసమర్థత ను పక్కన పెట్టేసి , తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూడటం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జమియత్ ఉలేమా ఏ హింద్ నాయకులు షేక్. అబ్దుల్ రషీద్ , ముఫ్తీ హిమాయతుల్లా , ముఫ్తీ రవుఫ్ , జమాతే ఇస్లామీ హింద్ నాయకులు జైనుల్ పాషా , సు బు ర్ , ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

---

## భూ భారతి రెవిన్యూ సదస్సు లలో

### -ఒక్క రోజే 403 దరఖాస్తులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సు లకు దర ఖాస్తులు పోటేతుత్తున్నాయి. శనివారం మండలం లోని పైనంపల్లి,మోటాపురం, శంకరగిరితండా గ్రామాలలో జరిగిన సదస్సుకు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.వివిధ సమస్యల పై రైతులు దరఖాస్తులు అందించారు. పైనంపల్లి లో 200, మోటాపురం-103, శంకరగిరితండా-100 దరఖాస్తులను అందించారు.వీటిలో ఎక్కువగా సాదా బైనామా దరఖాస్తులు అధికంగా ఉన్నాయి.ఈ సదస్సు లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.రాజేశ్వరి పరిశీలించారు.రైతుల వద్ద కు వెల్లి దరఖాస్తుల ఏ అంశాల పై ఇస్తున్నారని అడిగి తెలుసుక న్నారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ లు వి.వెంకటేశ్వర్లు,తర్జల్ హుస్సేన్,డిప్యూటీ తహాశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధనరావు, అల్లం రవి,పైనంపల్లి, మోటాపురం సొసైటీ చైర్మన్' లు నాగుబండి శ్రీనివాసరావు,బాగం హేమంతరావు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనురాధ దశదిన కార్యక్రమానికి హాజరై

### -ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన

### -పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జర్నలిస్టులు పొనుగుండ్ల నాగిరెడ్డి,శ్రీనివాసరెడ్డి అమ్మ పొనుగుండ్ల అనురాధ దశదిన కార్యక్రమానికి హాజరై,వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పాలేరు మాజీ శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రవ ంలోనేలకొండపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య,ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షుడు బెల్లం వేణు,మండల బీఆర్ఎస్ పార్టీ సెక్రెటరీ వెన్నబోయిన శ్రీను,నంబూరి సత్యనారా యణ, వడ్డే నాగేశ్వరరావు,ఎస్.కె హుస్సేన్,మాదాసు ఆదాం పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి పట్టణంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం బంద్ కి పిలుపుని చ్చారు. సత్తుపల్లి వర్తక సంఘాలు కూడా బంద్ కు మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా షాపులు మూసివేశారు. ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ ఈ బంద్ కి సహకరించిన సత్తుపల్లి పట్టణం లోని దుకాణదారులకు,ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. కాశ్మీర్ లో జరిగిన దాడిని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం వదిలిపెట్టదని ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతామని ఉగ్రవాదులకు సహకరించే పార్టీలను,వ్యక్తులను దేశం వదిలి పారిపోయేలా చేస్తామని ఆయన అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, పుల్లారావు యాదవ్ మాట్లాడుతూ ఈ దేశంలోని ఆర్టికల్ 370,ట్రిపుల్ తలాక్,వక్ఫ్ బోర్డు నియంత్రణ చట్టం వంటివి తెచ్చి ముస్లిం వర్గానికి మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని విచ్చిన్నం చేయడమే లక్ష్యంగా జరిగిన ఈ ఉగ్రదాడిని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బంద్ కి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, వేంసూర్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పర్స రాంబాబు, కృష్ణయ్య, సత్తుపల్లి బిజెపి మండల కార్యదర్శి శాలి శివకృష్ణ, వసంతరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మంద శివకృష్ణ యాదవ్, తెనాలి అశోక్ కుమార్,మెరుగు శేషగిరిరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగస్వామి, సుబ్రమణ్యం, కార్తీక్ యాదవ్, రాము. రేచర్ల చందు.తదితరులు. పాల్గొన్నారు.

# ఒక నాటి ఇంటర్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**-ఉపాధ్యాయులు విద్యార్థుల సంగమం**

**-కే ఎల్ సి వేదిక గా టైం ట్రావెల్**

**-జ్ఞాపకాలు నెమరు వేసుకున్న హృదయాలు**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





ఒకనాటి ఇంటర్మీడియట్ విద్యార్థు ఆపూర్వ సమ్మేళనం .... ఒకచోట ఆనాటి ఉపాధ్యాయులు విద్యార్థుల సంగమం....... వేదికగా 2001 బి 03 లో టైం ట్రావెల్ చేసిన అపూర్వ దృశ్యమాలిక .... ఆప్యాయతలు , అనురాగాలు , ఆలింగనాలు , కరచలనాలు , పలకరింపులు... కొన్ని గంటల ఆహ్లాద వాతావరణం .... మరోసారి కలుసుకునే అవకాశాలు.... ఎన్నెన్నో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పలు హృదయాలు మధ్య జరిగిన ఈ కార్యక్రమం లో పలువురి ప్రసంగాలు , భావోద్వేగాల తో చెమర్చని కళ్ళు లేవు. ఖమ్మం నగరంలో కొన్ని దశాబ్దాల పాటు ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడం , వారి భవిష్యత్తు కు మార్గదర్శకత్వం మార్గదర్శకత్వం వహించిన ఖమ్మం స్టడీ సర్కిల్ లో 2001 నుండి 23 వరకు తమ ఇంటర్ విద్యాభ్యాసన పూర్తిగా గావించుకున్న విద్యార్థులంతా శనివారం స్థానిక పాత కలెక్టరేట్ వెనుకాల కె ఎల్ సి వేదికగా అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేవలం విద్యార్థులు మాత్రమే కాకుండా ఆనాటి ఉపాధ్యాయులు తరలిరావడం , ప్రసంగాలు చేయడం , ఖమ్మం స్టడీ సర్కిల్ అధినేత నరసింహారావు వీడియోస్ సందేశాన్ని ఇవ్వడం విశేష ఆకర్షణగా , మధుర అనుభూతిగా నిలిచింది. ఖమ్మం స్టడీ సర్కిల్ అధినేత తన వీడియో ప్రసంగంలో జ్ఞాపకాలు మనిషి సంపద , జ్ఞానం అటువంటి సంపదే... జ్ఞాపకాలు కేవలం నెమరు వేసుకోవడం , ఆ జ్ఞాపకాలలో మధురానుభూతులను గుర్తు చేసుకోవడం మాత్రమే కాకుండా ఆ జ్ఞాపకాల ను తాజాగా అప్పుడప్పుడు ఆవిష్కరిస్తుండాలని సూచించారు. తద్వారా అనేక విషయాలను , మంచి చెడుల వ్యత్యాసాలను , అనుభవ పాఠాల నుండి నేర్చుకున్న గుణ పాఠాలను జ్ఞాపకాల దొంతరలనుండి తీస్తూ భవిష్య త్తు తరాలకు అందజేయాలని కోరారు. హార్వెస్ట్ కరస్పాండెంట్ పార్వతి రెడ్డి , ఆమె భర్త గోపాల్ పాల్గొన్న ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళనంలో ,సివిక్స్ లెక్చరర్ జగదీష్ , ఎకనామిక్స్ లెక్చరర్ మృత్యుంజయరావు , సంస్కృతం లెక్చరర్ గోదాదేవి లు మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడు తన విద్యార్థి ఎదిగితే ఎంతో సంతోషపడతారని , బాల్యంలో విద్యార్థులను దండించడం వెనుక వారి భవిష్యత్తు ను దిశా నిర్దేశం తీయాలనే తపన మాత్రమే అని స్పష్టం చేశారు. పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం లో విద్యార్థుల సంగమం మాత్రమే సాధారణంగా జరుగుతుందని ఈసారి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల సంగమం జరగటం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయిన తమకు కూడా బాగా స్వామ్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఖమ్మం స్టడీ సర్కిల్ అధినేత నరసింహారావు తనయుడు గిరిధర్ కూడా మాట్లాడుతూ ఈ బ్యాచ్ కు తనకు ఒక అనుబంధముందని అన్నారు. ఈ బ్యాచ్ ఇంటర్ పూర్తి చేసుకుని వెళ్ళిపోతున్న సమయం లో తాను ఈ ప్రపంచంలో అడుగు పెట్టానని తెలిపారు. దూర ప్రాంతాల నుండి మే ఎండల మధ్య జరిగిన ఈ సమావేశం మలయ మారుత ఆహ్లాదాన్ని కలిగించింది. అద్భుత , అపూర్వ , అనిర్వచక , విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తలపెట్టిన నిర్వాహకులు ఉమా , సంపత్ ల పై ఉపాధ్యాయులు , విద్యార్థులు ప్రశంసలు కురిపించారు.

## చలో వరంగల్ బాపు కెసిఆర్ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సభకు రండి కదలి రండి

**- బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు జై భీమ్ నరమళ్ళ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




కేసీఆర్ 25 సంవత్సరాల క్రితం ఒకే ఒక్కడితో స్వరాష్ట్రం కోసం మొదలైన అడుగు అనేకమైన ఆటుపోట్లతోటి ప్రాణం సైతం చివరి అంచల వరకు చవిచూసిన నాయకుడు కేసీఆర్ . కోటాను కోట్ల మందికి ఉద్యమం ఊపిరి పోసి కోట్ల గొంతుకలను ఒకటి చేసి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు బాపు కేసీఆర్ . బహుజనుల పక్షపాతి దళితుల పెద్దన్న అన్ని వర్గాలకు ఆప్తుడు . రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడే నాయకుడు అపర భగీరథుడు రైతు బాంధవుడు . చలో వరంగల్ సభకు జన వాహినితో సభను జయప్రదం చేసి తెలంగాణ రాష్ట్రం మొత్తం గులాబీ దళం నీ సత్తా చాటాలని కోరుకుంటూ బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు జై భీమ్ నరమళ్ళ

## ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు ఏప్రిల్ 27న , ఆదివారం ఉదయం 9:30 గంటలకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం – తెలంగాణ భవన్‌లో జరగనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్య క్షులు ,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారని, ఈ కార్యక్రమానికి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరై, కార్యక్రమాన్ని కవర్ చేయాలని పార్టీ కార్యాలయ కార్యదర్శి తెలియజేశారు.

## పెహల్గాం ఉగ్ర దాడిలో మరణించిన వారికి విద్యుత్ శాఖ ఘన నివాళి

**మధిర సూర్య రూరల్ న్యూస్**




కాశ్మీర్లోని పెహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదుల నిరంకుశత్వ దాడిలో తూటాలకు బలైన 25 మంది భారత పర్యాటకులకు విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఎడిఇ అనురాధ గారి ఆధ్వర్యంలో ఘనమైన నివాళి అర్పించారు. అమరులైన వారికి జోహార్లు తెలియజేస్తూ, ఉగ్రవాద చర్యలను రూపుమాపాలని కోరుతూ, భారతదేశం సమైక్యతకు నిదర్శనమని ఏ దేశం భారతీయుల మధ్య విద్వేషాలను పెంచలేదని నినదించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఏఈ ఎస్.మైథిలి మామునూరు ఏఈ వి. గణేష్ మరియు విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ సిబ్బందితో పాటు మధిర టౌన్, మధిర రూరల్, ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ల విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని అమరులకు నివాళులు అర్పించారు.

## కార్పొరేట్ హెయిర్ సెలూన్ లను అడ్డుకోవాలి

**-: నగర కమిటీ అధ్యక్షుడు జగదీష్**




**మధిర సూర్య రూరల్ న్యూస్**

కార్పొరేట్ హెయిర్ సెలూన్ ల వల్ల నాయి బ్రాహ్మణుల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయని నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యలమందల జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు.నగరంలో జయనగర్, మమత రోడ్డు సహా నలువైపులా కార్పొరేట్ హెయిర్ సెలూన్ లు కొత్త కొత్త హంగులతో పుట్టుకొస్తున్నాయని,ఫలితంగా నాయీ బ్రాహ్మణులు ఉపాధి లేక ఆర్థికంగా నలిగిపోతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా రెండు కార్పొరేట్ హెయిర్ సెలూన్ ల ఎదుట ధర్నా చేపట్టారు.క్షవర వృత్తి అనేది పూర్తిగా కులవృతి అని,వారసత్వంగా వస్తున్న ఈ కులవృతి ని నమ్ముకొని వేల కుటుంబాలు ఉన్నాయని,కులవృత్తి తప్ప మారేపని నాయీ బ్రాహ్మణులకు తెలియదని అన్నారు.ప్రభుత్వాలు కుల వృత్తులను ప్రోత్సహిస్తుంటే కార్పొరేట్ శక్తులు అడ్డుకుంటున్నాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే కార్పొరేట్ హెయిర్ సెలూన్ లకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర కమిటీ నాయకులు,సంఘ సభ్యులు పాల్గొని, విజయవంతం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగాల్లో జూనియర్ లెక్చరర్ గా సాధించిన మధిర కు చెందిన చేబ్రోలు నాగరాణి

**మధిర సూర్య రూరల్ న్యూస్**






మధిర మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో నివాసం ఉంటున్న చేబ్రోలు శ్రీనివాస్ రావు వెంకటరమణ దంపతుల చిన్న కుమార్తె చేబ్రోలు నాగరాణి చిన్నతనం నుంచే పీహెచ్డీ చేసి డాక్టరేట్ పొందాలని తన లక్ష్యం నాగరాణి కి ఒక సోదరుడు ఒక సోదరి ఉన్నది వీరందరినీ ,వారి తల్లిదండ్రులు కూరగాయల వ్యాపారం చేస్తూ కడుపేదరికంలో గడుపుతూ చక్కని చదువులను చదివించారు, తను పట్టుదలతో జూనియర్ లెక్చరర్ గా సాధించి ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోటనీ లెక్చలేరుగా నియమితులైనారు ఈ సందర్భంగా 21 వ వార్డు కి చెందిన పెద్దలు చేబ్రోలు నాగరాణినికి అభినందనలు తెలియజేసి ఆమెకు శాలువాతో పూల బొకేతో సత్కరించటం జరిగినది ఈ కార్యక్రమంలో ఎర్లగడ్డ నరసింహారావు 21వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్, 21వ డివిజన్ అధ్యక్షుడు కోట నాగరాజు కొండూరి యల్లమందరావు మోచర్ల సురేష్ రెంటపల్లి ఫ్రాన్సిస్ ఎర్రగడ్డ రమేష్ నల్లబోతుల నరసింహారావు దేవిశెట్టి కృష్ణ వంగూరి గోపి బల్లి విజయకుమార్ మునగంటి సంగయ్య మరీది పరమయ్యా డోకుపర్తి సత్యంబాబు మేకల పుల్లయ్య పాల్గొన్నారు

## మధిర మార్కెట్ యార్డులో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

**– మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు...**

**మధిర సూర్య రూరల్ న్యూస్**



ఈరోజు సాయంత్రం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధిర మార్కెట్ యార్డ్ నకు ధాన్యం తీసుకువచ్చిన రైతులను కాటాలు సక్రమంగా వేస్తున్నారా లేదా కాటాలు వేసిన ధాన్యం ఎగుమతి చేస్తున్నారా,గన్ని బ్యాగ్స్ ఉన్నాయా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు....